ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




మంగళవారం 14 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 21
Tuesday 14 April 2026 | Vol.No 28 Issue No .21
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్




- ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది
- పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ
- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం



**ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి**
**ఆదివాసీ, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషి**
**సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి**
**సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ**

- మహిళలంటే బిజెపికి చిన్నచూపు
- 15మంది బిజెపి అధ్యక్షులు మారినా..మహిళలకు చోటేది
- ముఖ్య పదవుల్లో కూడా మహిళలకు చోటివ్వని బిజెపి
- కాంగ్రెస్‌లో ఇందిర, సోనియాలు అధ్యక్షులుగా పనిచేశారు
- బండి సంజయ్ విమర్శలు మాని నిజాలు తెలుసుకోవాలి
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి చురకలు

హైదరాబాద్,ఏప్రిల్13 : మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకు వస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారి తకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం మిగతా 2లో..



## శ్రీపాదరావుకు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,ఏప్రిల్13 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27 వ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఒక మిగతా 2లో..

## మహనీయులు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్

- జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి




మిగతా 2లో..

## బిఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

- ఖానాపూర్ సభలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు



నిర్మల్,ఏప్రిల్13 : పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. మిగతా 2లో..

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

- చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి
- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్
- 3.80లక్షలమందికిపాస్‌బుక్‌ల జారీ
- పాతసర్వే పద్ధతులకు స్వస్తి- రోవర్లతో సర్వే
- ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్13 : ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో మిగతా 2లో..

## ఓటుకు..నోటుకు లంకె పెట్టినట్లు అనుకున్నారా

- మహిళా బిల్లు, డీలిమిటేషన్‌తో వచ్చే నష్టమేమిటో
- సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ మండి సంజయ్



మిగతా 2లో..

కరీంనగర్,ఏప్రిల్13 : డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులతో జరిగే నష్టమేమిటో చెప్పే దమ్ములేక

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు



- పార్లమెంట్ చర్చలో ఎంపిలు ఎవరైనా మాట్లాడవచ్చు
- రేవంత్ ఎక్స్ పోస్ట్‌పై కిషన్ రెడ్డి అభ్యంతరం

హైదరాబాద్,ఏప్రిల్13 :మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 15, 16, 17 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చలో అందరు ఎంపీలు మాట్లాడవచ్చని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్‌ని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పరిపాలన చేసిందని.. మిగతా 2లో..

## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

- ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు,
- ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన

వాషింగ్టన్,ఏప్రిల్13 : అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు మిగతా 2లో..



## వచ్చే విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

- 15నుంచి సీట్ల భర్తీకి తొలివిడత ప్రక్రియ
- తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్,ఏప్రిల్13 : రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. మిగతా 2లో..

## మరోమారు ఎదురు కాల్పులు

- మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి
- అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్



రాయ్‌పూర్,ఏప్రిల్13 : ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 మిగతా 2లో..



## రాష్ట్రపతిని కలిసిన లోకేశ్ బృందం

న్యూఢిల్లీ,ఏప్రిల్13 : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఎపి ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది. అమరావతి బిల్లు అమల్లోకి రావడంతో ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు ముర్ముతో భేటీ అయ్యారు.



అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు. అమరావతి రాజధాని ప్రజల కల అన్నారు. ఇందుకోసం రైతులు 33 వేల ఎకరాలు ఉదారంగా ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన నష్టాన్ని వివరించారు.

# నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2

- దరఖాస్తు నుంచి అనుమతుల వరకు ఆన్‌లైన్
- కేంద్ర కార్యదర్శి సందీప్ పాండ్రిక్ బృందంతో సిఎం సమీక్ష




అమరావతి,ఏప్రిల్13 : మే నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు అన్నారు. దరఖాస్తు నుంచి అనుమతుల వరకు వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై చర్చించారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం, అనుమతుల సులభతరంపై మాట్లాడారు. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను సందీప్ పౌండ్రిక్.. ముఖ్యమంత్రి ఎదుట ఉంచారు. ఈ ప్రతిపాదనలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్షించారు. పరిశ్రమలకు అనుమతులు, నిబంధనల్లో రాష్ట్రం చాలా ముందుందని సందీప్ పౌండ్రిక్ చెప్పగా.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానం అవలంబిస్తున్నట్లు వెల్లడించారు. డీ-రెగ్యులేషన్ ఫేజ్-3 చేపడుతున్నారా? అని సందీప్ పౌండ్రిక్‌ను సీఎం అడిగారు. జూన్ నెల నుంచి ఫేజ్-3పై పని చేస్తామని ఆయన తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఏఐ టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలని సీఎం కోరారు.ప్రస్తుతం 800కు పైగా ఉన్న నిబంధనలను 100 లోపునకు తీసుకురావాలని చంద్రబాబు మిగతా 2లో..

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# అంబేడ్కర్ ఆశయాలకు పట్టం కట్టాలి !

అంబేడ్కర్ మహాశయుడు ఈ దేశం గురించి గొప్పగా కలలు కన్నారు. తన దేశాన్ని ఉన్నతంగా చూడాలను కున్నారు. అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, అందరికీ విద్య దక్కాలన్న ఆశయం ఆయనది. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధి కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. వివిధ రకాల భాషలు, ఆచారాలు, మతాలూ ఉన్నటువంటి ఈ దేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం అనుసరించి ఇప్పుడు మన దేశం నడుస్తుంది అంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుంది. ఆయన కేవలం దళితుల కోసమో లేక వాళ్ళ రిజర్వేషన్ ల కోసమో మాత్రమే కృషి చేయలేదు. ఆడవాళ్ళకి మగవాళ్ళకి సమానమైన జీతాలు ఉండాలని, ఆడవాళ్ళకి ప్రెగ్నెన్సీ టైం లో లీవ్స్ ఇవ్వాలని, పని గంటల సమయాన్ని 12 నుండి 8 గంటలు చేయాలనీ, స్త్రీలకూ ఆస్తి హక్కు ఇవ్వాలని ఇలా ఎన్నో అంశాలలో ఈయన కృషి చేసారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన ఆశయాలపై ఇప్పటికైనా అధ్యయనం చేయాలి.

ఎంతసేపు అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టడం, సభలు పెట్టడం కాదు. ఆయన దేశానికి అందించిన విలువైన సూచనలు పాటించలి. ఆయన కోరుకున్న సమాజం కోసం పాలకులు ఆలోచన చేయాలి. అందుకు నడుం బిగించాలి. జయంతి సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం మానాలి. ఒకానొక సమయంలో అంటరానితనం పేరు తో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదన్నది ఆయన జీవితమే పెద్ద ఉదాహరణ. అప్పటి వరకు మూగ బోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు. అయితే కొందరు రాజకీయంగా ఆయనను ఎదగకుండా చేశారు. స్వాతంత్ర్యం రాగానే నెహ్రూ బదులు అండేబ్కర్‌ను ప్రధానిని చేసివుంటే మనదేశ రాత మరోలా ఉండేది. కానీ నెహ్రూ, గాంధీల కుట్రలకు ఆయన బలయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితో ద్ధారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే నేమో ఆయనను ఆనాటి నేతలు దూరం పెట్టారు. ఈనాటి నేతలు విగ్రహాలు పెట్టి, కేవలం చెక్క భజనలు చేస్తున్నారు. కానీ ఆయన స్వప్నించిన భారతాన్ని ఆవిష్కృతం చేసే ప్రయత్నాలు చేయడం లేదు. 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ ,భీమాబాయ్ దంపతులకు మధ్యప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారిగా పరిగణించేవారు. దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి వేరే ఊరుకి నడిచి వెళ్తుంటే బాగా దాహం వేయడంతో దగ్గరలో ఉన్న ఒక ఇంటికి వెళ్లి తాగడానికి నీటిని అడిగితే అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వారు అని తెలిసి నీళ్లు ఇవ్వకపోగా, పక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని తాగమని తిట్టి పంపించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక అవమానాలను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అందుకే ఇలాంటి వ్యవస్తను నిరసించాడు. అలాగని మిగతా కులాల వారిని ఏనాడూ ఆయన ఈసడించుకోలేదు. ఇది వ్యవస్తాగతమైన లోపంగా గుర్తించారు. తన ఆలోచనలను రాజ్యాంగ రచనలో చూపారు. భారత దేశం ఉన్నతంగా ఉండాని కోరుకున్నాడు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు.

ఇదే విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పారు. కానీ వారెవ్వరూ అంబేద్కర్‌ను లెక్కచేయలేదంటే, ఆయన పట్ల వారికి గల ప్రేమానురాగాలు ఏపాటివో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అమెరికాలో మొదటి సారిగా అంబేద్కర్ స్వేచ్ఛ అంటే ఏంటో చూసారు. అప్పుడు భారత దేశంలో ఉన్నట్టుగా కుల, జాతి వివక్షత లేదు. అందరికి సమానమైన గౌరవం, అవకాశాలు దక్కేవి. 1917 లో అంబేద్కర్ వెనక్కి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానంలో రక్షణశాఖలో ఉద్యోగంలో చేరారు.క్కడ ఆయనకి ఒక గొప్ప అధికారిగా ఉద్యోగం దక్కింది కానీ ఈయన నిమ్న కులస్తుడు కావడంతో ఆయన కింద ఉండే ఉద్యోగులు కూడా ఆయనని గౌరవించే వారు కాదు. ఏదైనా ఒక ఫైల్ ఇవ్వాలంటే దూరం నుండే ఆయన టేబుల్ మీదకు విసిరేసేవారు. చదవాలన్న, పని చేయాలన్న, ఉండడానికి ఇల్లు కావాలన్నా, చివరికి నీళ్లు తాగాలన్న కూడా కులం అడ్డు వచ్చేది. ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలా మహద్ లో దళితుల మహా సభని ఏర్పాటు చేసారు. దేశంలో నలుమూలల నుండి కొన్ని వేళ మంది దళితులు ఆ సభకు హాజరయ్యారు. అప్పటివరకు దళితులు మహద్ లోని చెరువులో నీటిని తాగడానికి అనుమతి ఉండేది కాదు. కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువులో నీటిని తాగడానికి అనుమతి వచ్చేలా చేసారు.

కొల్హాపూర్ మహారాజ్ సాహు మహరాజ్ అస్పృశ్యత , అంటరానితనాన్ని నివారించడానికి కృషి చేస్తున్నారు అని తెలుసుకుని ఆయన సహకారంతో మూగ వాళ్ళకి నాయకుడు అనే అర్థం వచ్చేలా 'మూక్ నాయక్' అనే పత్రికను అలాగే బహిష్కృత్ భారత్, జనతా , ప్రబుద్ధ భారత్ అనే పత్రికలూ నడిపారు. శితులకు బడులలోకి, గుడులలోకి వెళ్ళడానికి అనుమతి పొందేలా ఉద్యమాలు చేపట్టి విజయం సాధించారు. ఆయన అంత స్థాయికి ఎదిగారు అంటే కారణం చదువు. ఄూబట్టే ఆయన అందరికి చదువు అందాలని కృషి చేసారు. ఆయితే సంపద కోసమో, అధికారం కోసమో పోరాటం చేయలేదు అట్టడుగు వర్గాల స్వేచ్ఛ కోసం ఆయన పోరాడేవారు. శోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్దాంతంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కులమాత బేధాలు లేని సమాజం కోసం కృషి చేసేవారు.స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ కి కేంద్ర మండలిలో మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి గా పదవి వచ్చింది. అంతేకాదు భారత దేశపు రాజ్యాంగాన్ని రాసే అవకాశం దక్కింది. అయితే రాజ్యాంగం రచించడానికి నియమించిన సభ్యులలో ఒకరు రాజీనామా చేయడం, మరొకరు మరణించడం, కొంతమంది అమెరికాలో ఉండిపోవడం, మరికొంతమంది రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులవడం ఇలా రకరకాల కారణాల వలన భారత రాజ్యాంగం రచించే బాధ్యతంతా అంబేద్కర్ మీద పడింది. దాంతో ఆయన రాత్రీపగలు అనే తేడా లేకుండా నిరంతరం రాజ్యాంగ రచనలోని ఉండేవారు. తరువాత కొద్ది రోజులకి అనారోగ్యం కారణంగా 1956 డిసెంబర్ 6 వ తేదీన అంబేద్కర్ మరణించారు. ఆయన మరణించినగాని ఆయన కృషి ఇప్పటికీ ఎంతో మంది జీవితాలలో వెలుగుని నింపుతుంది. ఒకవేళ ఆయన పూనికుని ఉండకపోతే ఈనాటికి బడుగు బలహీన వర్గాల జీవితాలు ఇంకా అలాగే ఉండిపోయే వేమో.

## వినాయక నగర్ లో పిట్టల నాగరాజు పర్యటన



మల్కాజిగిరి, ఏప్రిల్ 13,(విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం కాంగ్రెస్ 185 వినాయక నగర్ డివిజన్ అధ్యక్షులు పిట్టల నాగరాజు పర్యటించారు. ఈ సందర్భం గా పూజా జ్యువెలరీ పక్క వీధిలో నూతనంగా నిర్మిస్తు న్న డ్రైనేజీ పైప్ లైన్ పనుల ను ఆయన పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో ఈ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్,మహిళ,యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు

## జెవి కాలనీ పార్క్‌పై అక్రమ ఆక్రమణలు ప్రజా ఆస్తిని కాపాడాలి!



శేరిలింగంపల్లి.ఏప్రిల్ 13: (విజన్ ఆంధ్ర) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ డివిజన్, గచ్చిబౌలి జెవి కాలనీ పార్క్‌పై జరుగుతున్న అక్రమ ఆక్రమణలను అడ్డుకోవాలని, బీఆర్ఎస్ నాయకులు మరియు స్థానిక ప్రజలు ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని శ్రీరామ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ –పార్క్‌లోని ఒక భాగాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చడం, మరో భాగాన్ని వాహనాల పార్కింగ్‌గా వినియోగించడం, పెద్ద పెద్ద భవనాలు తమ బౌండరీ వాల్స్‌ను పార్క్‌లోకి చొచ్చుకురావడం. ఇవి అన్నీ పార్క్‌ను పూర్తిగా ఆక్రమించాలనే కుట్రకు నిదర్శనం అని ఆరోపించారు. "ప్రభుత్వానికి స్పష్టమైన ఉద్దేశం ఉంది – ఈ పార్క్ భూమిని పెద్ద బిల్డర్లకు అప్పగించి విక్రయించాలనే కుట్ర జరుగుతోంది!" అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా ఆస్తి అయిన ఈ పార్క్‌ను కాపాడటం మనందరి బాధ్యత. అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలి. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి!" అని గట్టిగా డిమాండ్ చేశారు. పార్క్‌ను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

**- అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి కరాఖండిగా ఆదేశం**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జెడ్పి సీఈవో యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 30 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ విఠోబా, డి.ఎస్.పి బాలాజీ నాయక్ అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ లో "మలబార్ ఆర్టిస్ట్రీ స్టోర్" ప్రారంభం



హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : ప్రపంచ స్థాయి బ్రాండ్ ఆభరణాలకు, అన్ని శుభకార్యాల ఆభరణాలకు డెస్టినేషన్ గా నిలుస్తూ, సాంప్రదాయానికి ఆధునికతను జోడిస్తూ ఆభరణాలను రూపొందిస్తున్న ప్రఖ్యాత మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ ఫస్ట్ ఆఫ్ ఇట్స్ కైండ్ కళాత్మక ఆర్టిస్ట్రీ స్టోర్ ను ఘనంగా ఆవిష్కరించింది. శనివారంనాడు హైదరాబాద్ నగరంలోని జూబ్లీ హిల్స్ రోడ్ నెంబర్ 10 లో "మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్తెలంగాణలో తమ " నూతన గొప్ప ప్రపంచ స్థాయి ఇంటీరియర్స్, క్యూరేటెడ్ షోకేసెస్లతో , స్వచ్ఛమైన చక్కదనంతో కూడిన వాతావరణ ప్రపంచంమైన ఈ కళాత్మక "మలబార్ ఆర్టిస్ట్రీ స్టోర్ ( ఆర్ట్ ఇన్ ఎవ్రి జ్యువెల్)" ను ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ బాలీవుడ్ నటి కరీనా కపూర్ ఖాన్, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా ఆరంభింపజేసింది. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ, అధునాతన హంగులతో ఈ నూతన మలబార్ ఆర్టిస్ట్రీ స్టోర్ నీ ప్రారంభించడం తమకెంతో సంతోషాన్ని అందజేసిందని తెలిపారు. మలబార్ వాగ్దానాల గురించి తెలుపుతూ, సంపూర్ణ పారదర్శకత, 100 శాతం హెచ్ యుఐడి చేయబడిన బంగారం, హామీతో కూడిన జీవిత కాలపు నిర్వహణ, బాధ్యత మూలాల నుండి సేకరించిన ఉత్పత్తులు, పరీక్షింపబడిన ధృవీకరించబడిన వజ్రాలు, న్యాయమైన కార్మిక విధానాలు తమ ప్రత్యేకత అని తెలుపుతూ, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జీవిత సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయండి అని తెలియజేశారు.

# భారతదేశ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్




లింగాల గణపురం ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని కళ్లెం గ్రామం భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని భారతదేశ చరిత్రలో అత్యంత ప్రేరణాత్మకమైన వ్యక్తి అంబేద్కర్ . అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 సంవత్సరంలో మహారాష్ట్ర పట్టణంలో రామ్జీ సక్పాల్,భీమాబాయి దంపతులకు 14 సంతానం గా జన్మించారు. అంబేద్కర్ చిన్నప్పటి నుంచే అంటరానితనం,అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా అంటరానితనం వల్ల ఆయన చాలా బాధలు అనుభవించారు.,కానీ ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు. అంబేద్కర్ గారు ఎంతో కష్టపడి చదివి Columbia University మరియు London School of Economics వంటి ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్య అభ్యసించారు. ఆయన గొప్ప పండితుడు,న్యాయవాది,ఆర్థికవేత్తగా ఎదిగారు. అంబేద్కర్ దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడారు,సమాజంలో సమానత్వం ఉండాలని ఆయన కోరుకున్నారు.అందుకే ఆయన భారత రాజ్యాంగ రూపకర్తగా నిలిచారు.రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించారు. అతను కేవలం నాయకుడే కాకుండా గొప్ప రచయిత కూడా Annihilation of Caste వంటి పుస్తకాల ద్వారా కులవ్యవస్థను వ్యతిరేకించారు. డాక్టర్ అంబేద్కర్ గారు మనకు ఇచ్చిన సందేశం ఏమిటంటే "చదువు,సంఘటితం అవ్వండి, పోరాడండి" చివరగా, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం గల సమాజాన్ని నిర్మించడం మన బాధ్యత.

అంబేద్కర్ ముఖ్య పోరాటాలు

1.రాజకీయ ప్రవేశం

డా.బి.ఆర్.అంబేద్కర్ రాజకీయ ప్రవేశం భారతదేశంలో దళితుల హక్కుల కోసం జరిగిన సామాజిక ఉద్యమాల నుంచే ప్రారంభమైంది. 1920 లలోనే అంబేద్కర్ గారు సామాజిక ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. ముఖ్యంగా మహద్ చెరువు సత్యాగ్రహం (1927) ద్వారా ఆయన పేరు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది,దళితుల హక్కుల కోసం నేరుగా రాజకీయ రంగంలోకి వచ్చారు.

ముఖ్య రాజకీయ దశలు

193032: రౌండ్ టేబుల్ సమావేశాలు లో పాల్గొన్నారు. 1932: పూనా ఒప్పందం లో కీలక పాత్ర పోషించారు. 1936: Independent Labour Party అనే రాజకీయ పార్టీని స్థాపించారు 1942: All India Scheduled Castes Federation స్థాపించారు. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు,భారత రాజ్యాంగం రచనలో ప్రధాన పాత్ర పోషించారు. అణగారిన వర్గాలకు సమాన హక్కులు,సామాజిక న్యాయం,రాజకీయ ప్రతినిధిత్వం.అంబేద్కర్ రాజకీయ ప్రవేశం ఒక సాధారణ రాజకీయ నాయకుడిగా కాకుండా సమాజ మార్పు కోసం జరిగిన ఉద్యమంగా చెప్పుకోవచ్చు.

2.లిమహాద్ సత్యాగ్రహం (1927)

మహద్ చెరువు (Mahad Tank / Chavdar Tank) భారతదేశంలో దళితుల హక్కుల కోసం జరిగిన ఒక చారిత్రాత్మక పోరాటానికి ప్రతీక. ఈ చెరువు మహారాష్ట్రలోని మహద్ అనే పట్టణంలో ఉంది. ఈ ఉద్యమాన్ని డా. బి. ఆర్. అంబేద్కర్ నాయకత్వం వహించారు. ఆ కాలంలో దళితులకు (అంటరానివారికి) పబ్లిక్ చెరువుల నుంచి నీళ్లు తాగేందుకు అనుమతి ఉండేది కాదు.ఇది తీవ్రమైన అంటరానితనం యొక్క ఒక రూపం,అందుకే అంబేద్కర్ దీనికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. 1927 మార్చి 20న వేలాది దళితులు మహద్ చెరువుకు వెళ్లారు,అంబేద్కర్ చెరువులోని నీటిని తాగి సమాన హక్కులను ప్రకటించారు ఇది సామాజిక సమానత్వానికి ఒక గొప్ప చిహ్నంగా నిలిచింది. ఈ ఉద్యమం దళితుల హక్కుల ఉద్యమానికి ఇది ఒక మలుపు,అంటరానితనానికి వ్యతిరేకంగా మొదటి పెద్ద ఉద్యమాలలో ఒకటి,భారతదేశంలో సామాజిక సమానత్వానికి ఇది బలమైన పునాది. మహద్ చెరువు వద్ద జరిగిన సత్యాగ్రహం దళితులకు సమాన హక్కులు సాధించడానికి డా. బి. ఆర్. అంబేద్కర్ చేసిన గొప్ప పోరాటం.

3.కాళారాం దేవాలయ ప్రవేశంలి ఉద్యమం (1930) నాసిక్ లోని కాళారాం దేవాలయంలో ప్రవేశం కోసం పోరాటం,దేవాలయాల్లో దళితులకు ప్రవేశం కల్పించాలనే లక్ష్యం.

4.పూణా ఒప్పందం (1932)

పూన ఒప్పందం (Poona Pact) భారత చరిత్రలో అత్యంత ముఖ్యమైన సామాజికరాజకీయ ఒప్పందం. 24 సెప్టెంబర్ 1932 పూణే లో డా.బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా గాంధీ మధ్య లో జరిగింది. బ్రిటిష్ ప్రభుత్వం "Communal Award" ద్వారా దళితులకు (Depressed Classes) ప్రత్యేక ఎన్నికల హక్కు (Separate Electorates) ఇవ్వాలని నిర్ణయించింది.దీనికి అంబేద్కర్ మద్దతు ఇచ్చారు,గాంధీ వ్యతిరేకించారు (దేశం విడిపోయే ప్రమాదం ఉందని భావించారు).మహాత్మా గాంధీ యెర్వడా జైలులో నిరాహార దీక్ష ప్రారంభించారు,దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

ఒప్పందం ముఖ్య అంశాలు

ప్రత్యేక ఎన్నికల విధానం(Separate Electorates) రద్దు. దళితులకు సాధారణ ఎన్నికల్లోనే రిజర్వ్ సీట్లు ఇవ్వడం ప్రావిన్షియల్ అసెంబ్లీలలో దళితులకు సీట్లు పెంపు,విద్య,ఉద్యోగాలలో అవకాశాలు పెంచడం.

దళితులకు రాజకీయ ప్రతినిధిత్వం కల్పించింది, భారత రాజకీయ వ్యవస్థలో రిజర్వేషన్‌కు పునాది వేసింది. పూన ఒప్పందం అనేది డా. బి. ఆర్. అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ మధ్య జరిగిన,దళితుల హక్కులను రక్షిస్తూ ప్రత్యేక ఎన్నికల స్థానంలో రిజర్వేషన్ విధానం తీసుకువచ్చిన చారిత్రాత్మక ఒప్పందం.

5 విద్యా హక్కుల కోసం పోరాటం

"చదువు" అనే ఆయుధంతో ఎదగాలని పిలుపునిచ్చారు,వెనుకబడిన వర్గాలకు విద్యావకాశాలు కల్పించాలని కృషి చేశారు.

6.రాజ్యాంగం రూపకల్పన

డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడు.ఆయనను "భారత రాజ్యాంగ పితామహుడు" అని కూడా పిలుస్తారు.

– రాజ్యాంగ నిర్మాణంలో పాత్ర

1947లో రాజ్యాంగ సభలో Drafting Committee (ముసాయిదా కమిటీ)లిలికి ఛైర్మన్‌గా నియమితులయ్యారు ఈ కమిటీకి నాయకత్వం వహిస్తూ రాజ్యాంగాన్ని తయారు చేశారు. వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి,భారత పరిస్థితులకు అనుగుణంగా రూపకల్పన చేశారు.

రాజ్యాంగ తయారీ

రాజ్యాంగ రచన ప్రారంభం: 1947
ఆమోదం: నవంబర్ 26, 1949
అమలు: జనవరి 26, 1950 (ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారు)

అంబేద్కర్ గారి దృష్టి

కుల వివక్ష లేకుండా సమాన సమాజం,ప్రతి పౌరునికి గౌరవం,హక్కులు,బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ.

భారత రాజ్యాంగం రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర అత్యంత గొప్పది. ఆయన ఆలోచనలు ఇప్పటికీ భారతదేశానికి మార్గదర్శకంగా ఉన్నాయి.

ఆయన పోరాటాల లక్ష్యం

కుల వివక్ష నిర్మూలన,సమానత్వం స్థాపన,మానవ హక్కుల పరిరక్షణ.

7.బౌద్ధమతంలో ప్రవేశం

అంబేద్కర్ బౌద్ధ మత స్వీకరణ 14 అక్టోబర్ 1956,నాగ్‌పూర్ (దీక్షా భూమి)లో డా. బి. ఆర్. అంబేద్కర్ ఆయనతో పాటు లక్షలాది అనుచరులు కూడా బౌద్ధమతాన్ని స్వీకరించారు. హిందూ కులవ్యవస్థలోని వివక్షను వ్యతిరేకించడం,సమానత్వం, స్వేచ్ఛ,సోదరభావం కోసం మానవత్వం,న్యాయం ప్రధానమైన మతాన్ని ఎంచుకోవడం జరిగింది. బౌద్ధమతం స్వీకరించినప్పుడు అంబేద్కర్ 22 ప్రతిజ్ఞలు చేశారు. సమానత్వాన్ని పాటిస్తాను,బౌద్ధ ధర్మాన్ని అనుసరిస్తాను. దళితుల స్వాభిమానం పెరిగింది,సమానత్వ ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చింది. భారతదేశంలో బౌద్ధమత పునరుద్ధరణ జరిగింది. డా. బి. ఆర్. అంబేద్కర్ 1956లో నాగ్‌పూర్ లో బౌద్ధమతం స్వీకరించడం ద్వారా సమానత్వం, మానవ హక్కుల కోసం ఒక గొప్ప ఉద్యమానికి నాంది పలికారు.

ముఖ్యమైన విషయాలు

"భారత రాజ్యాంగ పితామహుడు"గా పేరుగాంచారు సమానత్వం, స్వేచ్ఛ,న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారు. అంబేద్కర్ గారి పోరాటాలు భారతదేశంలో సమానత్వం కోసం జరిగిన గొప్ప ఉద్యమాలుగా గుర్తింపు పొందాయి. మహా పరినిర్వాణ దివాస్ అంబేద్కర్ డిసెంబర్ 6,1956 స్వర్గీయస్థులయ్యారు. ఆయన అంత్యక్రియలు చైత్య భూమి (ముంబై)లో నిర్వహించబడ్డాయి ఈ స్థలం ప్రస్తుతం ఆయనకు నివాళులు అర్పించే ముఖ్య ప్రదేశంగా ఉంది డిసెంబర్ 6ను ప్రతి సంవత్సరం మహా పరినిర్వాణ దినంగా గుర్తుచేసుకుంటారు లక్షలాది మంది ఆయనను స్మరించుకుంటారు.

సారాంశం అంబేద్కర్ పోరాటాలు కేవలం దళితుల కోసం మాత్రమే కాదు, ప్రతి భారతీయుడి గౌరవం కోసం జరిగాయి.



**- మబ్బు పరశురామ్ లెక్చరర్**
**దళితరత్న,అంబేద్కర్ జాతీయ అవార్డుల గ్రహీత.**
**9703647173.**

## పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13, : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల కొండపాక మండలం దుద్దేడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 14న ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు, ఎస్ఎస్‌సీ2026 బోర్డు మార్గదర్శకాల మేరకు ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన పరీక్షలను కూడా ఇదే విధంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులుసమన్వయంతో పని చేయాలని సూచించారు. ఏప్రిల్ 15, 16 తేదీల్లో నిర్వహించనున్న లాంగ్వేజ్1, లాంగ్వేజ్2 పరీక్షలతొ పదవతరగతి పరీక్షలుముగిసిపోనున్నందున, అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేయాలని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పూర్తిగా నిషేధించాలని, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతె కేంద్రంలోకిఅనుమతించాలని ఆదేశించారు. పరీక్షా గదుల్లో ఎలాంటి పుస్తకాలు, చార్ట్‌లు లేకుండా పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు..

# విజయ పథంలో స్కాలర్స్ విద్యార్థులు




వనపర్తి జిల్లా (విజన్ ఆంధ్ర బ్యూరో ): వనపర్తి జిల్లాలోని స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందబి మోగించారు.

ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి కళాశాల ప్రతిష్టను పెంచారు. MPC, BiPC, CEC గ్రూపులలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం దీఅ్వా.జ గ్రూపులో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు...

ద్వితీయ సంవత్సరం Bi.P.C లో అద్భుత ప్రతిభ
విభాగంలో టాపర్లు: బి. మహాలక్ష్మి 993 మార్కులు
అలీషా సాజి 992 మార్కులు
సుస్మిత 991 మార్కులు
బాంధవి 990 మార్కులు

ద్వితీయ సంవత్సరం M.P.C గ్రూపులో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు:
కె. నర్మద 992 మార్కులు
కె. శిరీష 991 మార్కులు
కె. లలిత 989 మార్కులు

సైన్స్ విభాగంలో విద్యార్థుల పట్టుదలని ప్రతిబింబిస్తున్నాయి.
ద్వితీయ సంవత్సరం లో మంచి ఫలితాలు
గ్రూపులో: టి. శ్రావణి 771 మార్కులు కామర్స్ విభాగంలో కూడా మంచి ఫలితాలు నమోదయ్యాయి.

ప్రథమ సంవత్సరం దీఅూజ లో విద్యార్థులు మంచి మార్కులు సాధించారు: డి. పల్లవి 437,నిమ్రా అఫ్సిన్ 437,పి. అక్షయలక్ష్మి 436, భవ్యశ్రీ 434,కె. యామిని 434,సాత్విక 434,రాజేష్-434, ఇందు-432, అఖిలాండేశ్వరి-432 గేయశ్రీ-432,అఖిల-432, ప్రథమ సంవత్సరం M.P.C లో ప్రతిభ,ఏ. బన్నీ 463,జి. హర్షిత 462,శ్రీ వర్షిని 462 గేవ్యశ్రీ, 460,అఖిల -432 ,విద్యార్థుల కృషి స్పష్టంగా చూపుతున్నాయి.

ప్రథమ సంవత్సరం లో మంచి ప్రదర్శన
గ్రూపులో: ముస్కాన్ 406 మార్కులు
విభాగంలో మంచి ఫలితాలు నమోదయ్యాయి.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కారణమైన అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపల్ ఏ శ్రీధర్. మధుసూదన్ గుప్తా అభినందించారు.

ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకుల సమిష్టి కృషి. విద్యార్థులకు సరైన మార్గదర్శనం, క్రమశిక్షణతో కూడిన బోధన అందించడం వల్లే విజయం సాధించాలని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, మధుసూదన్ గుప్తా, డైరెక్టర్లు డాక్టర్ పి జగదీశ్వర్, డాక్టర్ జి.వరప్రసాదరావు, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎల్ సత్యనారాయణ రెడ్డి లు సన్మానించారు.

# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహిస్తాం
## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఎప్రిల్ 13 : కేంద్రం ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన జనగణన ప్రక్రియలో భాగంగా, నాగర్ కర్నూల్ జిల్లాలో మొదటి దశ జనగణన పనులను అత్యంత పకడ్బందీగానిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జన గణనపై సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర జనగణ డైరెక్టర్ భారతి హోళి కెరీ జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరము నుంచి అధికారులు తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ.జిల్లాలో జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడు విడతలు నిర్వహించే జనగణన ప్రక్రియకు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 460 గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో 85 వార్డు ల్లో నిర్వహించే జనగణన ప్రక్రియకు 1799, మంది ఎన్యూమరేటర్లు,263 మంది సూపర్వైజర్లను ఎంపిక చేయడం జరిగిందని, (10 శాతం అదనం తో కూడిన) ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 18వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు జనగణన పై శిక్షణా తరగతులను అందించనున్నట్లు కలెక్టర్ వివరించారు. 100% సిబ్బంది నియామకంతో పాటు శిక్షణా తరగతులు నిర్వహించాల్సిన తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని వివరించారు. జిల్లాలో జన గణన విజయవంతంగా నిర్వర్తించేలా అవసరమైన మేరకు సిబ్బంది కొరత లేకుండా ఏర్పాటు చేసుకుంటామని, సమర్థవంతంగా విధులు నిర్వహించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి, కి జిల్లా కలెక్టర్ తెలిపినారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సుజాత ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టొద్దు
## ప్రజావాణికి 114 ఫిర్యాదులు
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, దరఖాస్తులు పెండింగ్ లో పెట్టొద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావుకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటిస్తేనే సురక్షిత ప్రయాణం చేయవచ్చు
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 13( విజన్ ఆంధ్ర): ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటిస్తేనే సురక్షిత ప్రయాణం చేయవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల నేపథ్యంలో సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంగా గద్వాల అనంత ఫంక్షన్ హాల్లో రహదారి భద్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే రోడ్ సేఫ్టీ పై వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి గ్రామంలో రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని నిబంధనలను పాటిస్తూ ప్రయాణాలు చేయాలని సూచించారు. మద్యపానం చేసి వాహనాలు నడపరాదని, మొబైల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. యువత తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతే వాహనాలను నడపాలని, ఫంక్షన్లలో హెల్మెట్లను, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడానికి అయ్యే ఫీజుల రుసుములను బహుమతిగా ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రులకు తీసుకెళ్లే పౌరులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదు ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. రహదారి ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు నగదు రహిత చికిత్స నిమిత్తం




రూ. 1.5 లక్షలు ఇచ్చే పథకాన్ని ప్రభుత్వం త్వరలోనే అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తుందన్నారు. జిల్లాలో ఏడాదికి సుమారు 400కు పైగా రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు రహదారి ప్రమాదాలు చాలా తక్కువగా జరిగేవని, ప్రస్తుతం యాక్సిడెంట్స్ సర్వసాధారణమైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతుకుల రోడ్లపైనే కాకుండా జాతీయ రహదారులపై కూడా పెద్ద సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రహదారులు బాగుంటేనే వాహనదారులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోగలుగుతారన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు కూడా రహదారుల విషయంలో దృష్టి పెట్టి ప్రమాదాల నివారణకు తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం చేయవచ్చు అంటారు కాబట్టి సంబంధిత అధికారులు ఫిట్నెస్ ఉన్న బస్సులు నడపాలని, మారుమూల ప్రాంతాలకు కూడా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. బస్సులు తిరగని గ్రామాలకు ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిసి అధికారులు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఆర్టీసీ పై నమ్మకం పెరిగేలా వ్యవహరించాలని సూచించారు. రహదారి భద్రతపై ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయకుంటే ప్రయోజనం లేదన్నారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు పౌరులు తగు జాగ్రత్తలు పాటించడమే కాక, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రజలకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కలిగిస్తూ గ్రామ సభలు నిర్వహించామన్నారు. చిన్నపిల్లల నుంచి ప్రతి ఒక్కరూ ఏదో ఒక అవసరం కోసం ప్రయాణాలు చేయాల్సి వస్తుంది కాబట్టి రహదారి భద్రత ముఖ్యమైన అంశంగా పేర్కొన్నారు. వాహనాలపై వెళ్లే పౌరులు, రహదారులు దాటే పాదచారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనం నడిపే వారే కాక వెనుక కూర్చున్న వ్యక్తులు కూడా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. పోలీసు శాఖతోపాటు సంబంధిత శాఖల సమన్వయంతో వారం రోజులపాటు రహదారి భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, డిఎస్పి మొగిలయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ వాహనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర): ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన యువకుడు బీచుపల్లి స్వయంగా తయారు చేసిన ఎలక్ట్రికల్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఐడిఓసీ వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా బీచుపల్లి ఎలక్ట్రికల్ వాహనాలను తయారు చేసేందుకు పరిశ్రమల శాఖ నుంచి తనకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా తయారు చేసిన ఎలక్ట్రికల్ వాహనం నాణ్యత, భద్రతను సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉందన్నారు. నిబంధనల ప్రకారం ఎలక్ట్రికల్ వాహన తయారీ అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. విధివిధానాలను అనుసరించి వాహనాల తయారీకి సహకారంపై పరిశీలించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వరగౌడ్ కు తెలిపారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

పాల్వంచ ప్రతినిధి ఏప్రిల్ 13. (విజన్ ఆంధ్ర): సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్వంచ మండలంలోని బోల్లారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. తనిఖీలలో భాగంగా పరీక్ష హాళ్లలో విద్యార్థుల కూర్చునే విధానం, ప్రశాంత వాతావరణం, తగిన వెలుతురు, తాగునీటి సదుపాయం, విద్యుత్, ఫ్యాన్లు, శుభ్రత వంటి మౌలిక వసతులను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి సరైన దూరం పాటిస్తూ కూర్చునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష సమయంలో ఎటువంటి అంతరాయాలు లేకుండా అన్ని ఏర్పాట్లు సమర్థంగా ఉండాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రంలో ప్రశ్నపత్రాల పంపిణీ, సమాధాన పత్రాల సేకరణ, భద్రపరిచే విధానం వంటి అంశాలను పరిశీలించి, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాతత పాటించాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, మాల్ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్లు, సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని,



విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ సహాయకరంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా, ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ తనిఖీలు కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా కలెక్టరేట్ కు రావొద్దు
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



గద్వాల ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర): కలెక్టరేట్ లో పనిచేసే ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా రావొద్దని, కారులో వచ్చే వాళ్ళు సీటు బెల్ట్ పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వారం రోజులపాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే పిఎం ఇంటర్న్‌షిప్ పథకానికి 18 నుంచి 25 సంవత్సరాల లోపు డిప్లొమా లేదా డిగ్రీ చదివిన యువత అర్హులని చెప్పారు. ముఖ్యమైన కంపెనీలలో నెలకు రూ.9000 ఆర్థిక సహాయం పొందుతూ, సంబంధిత అంశాల్లో నైపుణ్యాలు నేర్చుకోవచ్చన్నారు. ఈ పథకాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు సహకరించాలన్నారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 13 నుంచి 18 వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంపై ముద్రించిన కరపత్రాలను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు. అలాగే పీఎం ఇంటర్న్‌షిప్ పథకానికి సంబంధించిన గోడ పత్రికలను కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఆర్టీవో వెంకటేశ్వరరావు, పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ బేజాడీ



బచ్చన్నపేట ఏప్రిల్ ల్ 14 (విజన్ ఆంధ్ర) మండలం, తమ్మడపల్లి గ్రామంలో పిఏసిఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ బెజడి సిద్ధులు, ఉప సర్పంచ్ నాగరాజు వార్డు మెంబర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని,సూచించారు రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు దళారుల చెప్పే మాయ మాటలకు మోసపోద్దని అన్నారు.రైతులు పండించిన వడ్ల ధాన్యానికి ఏ గ్రేడ్ ఒక కింటాకి 2389 కామన్ వడ్ల ధాన్యానికి 2369 రూపాయల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు వడ్ల మార్కెట్లో పనులు చేసుకునే సమయంలో ఎండలు విపరీతంగా కొట్టడం వల్ల నీరసం రాకుండా ప్రభుత్వం దాహం కోసం ఓ.ఆర్.ఎస్, చల్లటి నీరు, రైతులకు అందిస్తుందని చలవ పందిరిలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సానిక కనకరాజు, సానిక రాజు, బెజాడి విజయలక్ష్మి, మేకల రమేష్, భవాని గ్రామ పంచాయతీ కార్యదర్శి నూకల సౌజన్య రెడ్డి, పిఏసిఎస్ సీఈవో కాశ బాలస్వామి, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# సర్పంచుల తీర్మానాలతో ప్రమాదాల నివారణ సాధ్యం

**36 గ్రామ పంచాయతీలు రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలనపై తీర్మానాలు.**
**రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే ప్రధాన లక్ష్యం.**
**జిల్లా వ్యాప్తంగా సర్పంచులు, రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులతో సమావేశం.**
**పాల్గొన్న రాష్ట్ర డి.జి.పి బి.శివధర్ రెడ్డి**

గుడిహత్నూర్, ఏప్రిల్ 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా గుడి హత్నూర్ మండల కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా వ్యాప్తంగా గల సర్పంచులు మరియు సుమారు 500 మంది రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులతో సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర డిజిపి ఆలోచనతో ప్రారంభమైన "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎస్పీ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ క్లబ్‌లు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో సర్పంచులు తీర్మానాలు చేసి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మత్తు పదార్థాల వినియోగాన్ని నివారించడం వంటి అంశాలపై ప్రజలకు చైతన్యం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 36 గ్రామపంచాయతీలు స్వచ్ఛందంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని, మాదకద్రవ్యాలకు దూరంగా



ఉంటామని తీర్మానాలు చేసి ప్రజలను రాష్ట్ర డిజిపి గారికి అందజేయడం జరిగింది. గ్రామాలలో ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడంలో రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందజేయబడగా, ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం తగ్గించేందుకు ప్రథమ చికిత్స అందించడంపై శిక్షణ ఇవ్వబడింది. అలాగే నిష్ణాతులైన వైద్యులచే సీపీఆర్ శిక్షణ కూడా నిర్వహించబడింది. ఈ సమావేశంలో 36 గ్రామపంచాయతీల సర్పంచులు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేస్తామని తీర్మానాలు చేసి, వాటి ప్రతులను రాష్ట్ర డిజిపి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ వో సి అందజేసినమంత్రి వాకిటి శ్రీహరి



ఊట్కూర్, ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాధితురాలకు రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సోమవారం ఎల్ వో సి చెక్కుఅందజేశారు. తిమ్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన అనారోగ్యానికి గురి కావడంతో రూ. 6 లక్షల ఎల్ వో సి చెక్కు పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు డి. యజ్ఞేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సి. ఈ . ఓ .గా బాధ్యతలు చేపట్టిన బి.రవి



ఆదిలాబాదు జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సిఈఓగా బి.రవి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా శాఖ కార్యకలాపాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు అయ్యేలా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

## ఇంటెలిజెన్స్ భవనాలను ప్రారంభించిన.... రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలోని మావలనందు ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ కు చెందిన మూడు డిఎస్పి, సిఐ, ఎస్ఐ క్వార్టర్స్ లను రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి పోలీసు అధికారుల సమక్షంలో లాంఛనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది.

## ప్రజావాణి - గిరివాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం: కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి-గిరివాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అర్జీదారుల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ వారినుంచి దరఖాస్తులను స్వీకరించి ఆయా శాఖల అధికారులకు అందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి - గిరివాణి కార్యక్రమంలో భూ సమస్యల గురించి 21, ఇందిరమ్మ ఇండ్ల గురించి 15, పెన్షన్స్ 16, ఉపాధి కల్పన 03, ఇతర శాఖలకు చెందినవి 17 మొత్తం 72 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి గిరివాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు అర్జీదారుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించకుండా వాటికి పరిష్కార మార్గం చూపాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బేతాళపాడు గ్రామ సబ లో సర్పంచ్ అధ్యక్షతన రోడ్డు భద్రత గ్రామ కమిటీ

**రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని భద్రత కమిటీ కి దిశ నిర్దేశించిన సర్పంచ్ సునీత మహేష్.**

**రైతులు సేంద్రీయ ఎరువులు పద్ధతి ద్వారా వ్యవసాయ భూములను సాగు చేయాలి. ఉప సర్పంచ్ బత్తుల అశోక్.**

జూలూరుపాడు ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర): జూలూరుపాడు మండలం బేతాళపాడు పంచాయతీ గ్రామ సభలో ((గ్రామ సర్పంచ్ అధ్యక్షతన రోడ్డు భద్రత (గ్రామ కమిటి) ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథి గా పంచాయతీ సర్పంచ్ గుగులోత్ సునీత మహేష్ ఉప సర్పంచ్ బత్తుల అశోక్ కుమార్ పంచాయతీ ఇన్చార్జ్ కార్యదర్శి కార్తీక్ పాల్గొన్నారు . ముందుగా కమిటీ సభ్యులు తమ బాధ్యత పట్ల ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ సునీత మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ రోడ్డు భద్రత అవగాహన కల్పించాలని తద్వారా ప్రజలను రోడ్డు ప్రమాదాల నుండి కాపాడే అవకాశం ఉందని అని సూచించారు. పంచాయతీలో ఉన్న ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు పాటించవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రతి ఒక్కరు మోటారు సైకిలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెల్మెట్ కచ్చితంగా ధరించి వాహనం నడపాలని బైకు నడుపుతూ ఫోన్ సంభాషించడం చేయకూడదని ఫోన్ మాట్లాడాల్సి వస్తే వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి మాట్లాడి మళ్ళీ ముందుకు సాగాలి అని సూచించారు . అదేవిధంగా మద్యం తాగి వాహనం నడపరాదు మోటార్ సైకిల్ పై ఇద్దరు కంటే ఎక్కువ ప్రయాణించరాదు రాత్రి వేళ ప్రయాణించేటప్పుడు బండి కి లైట్లు చెక్ చేసుకోవాలి నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ పరిదిలో వాహనాలు నడిపే ప్రయత్నం చేస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని పంచాయతీ సర్పంచ్ సునీత మహేష్ పంచాయతీ ప్రజలను ఉద్దేశించి గ్రామసభలో పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని వాళ్లకు కావాల్సిన గ్రామంలో అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు అనంతరం పంచాయతీలో ఉన్న రైతులు అధిక లాభాలు వచ్చే పంటల గురించి తెలుసుకోవాలని సేంద్రీయ ఎరువులు వాడి పండ్లు కూరగాయలు వంటివి అధిక దిగుబడి రావడానికి తగు సలహా సూచనలు తీసుకొని వ్యవసాయ రంగంలో మన పంచాయతీ అభివృద్ధి పథంలో నడవాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పలు రాజకీయ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని అలవర్చుకోవాలి

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలి.**

**ఆపరేషన్ జ్వాలా ముగింపు కార్యక్రమంలో కరాటే ప్రదర్శననిచ్చిన బాలికలు.**

**ఖాకీ కిడ్స్ విద్యార్థులకు బ్యాచ్ అందజేత.**

**మైనర్ డ్రైవింగ్ చేయకుండా పర్యవేక్షించాలని తల్లిదండ్రులకు సూచన.**

**ట్రాఫిక్ నియమాలను బోధించేలా ట్రాఫిక్ పార్క్ ప్రారంభం.**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో సోమవారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విచ్చేసిన రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఆపరేషన్ జ్వాలా ముగింపు మరియు ఖాకీ కిడ్స్, వాహనాలు నడిపిన మైనర్ లకు మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. మొదటగా జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం లో ఆడపిల్లలకు ధైర్యం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ప్రారంభించబడిన కార్యక్రమం "ఆపరేషన్ జ్వాలా". ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 135 పాఠశాలల్లో



గల 10 వేల మంది విద్యార్థినీ మరియు ఆడపిల్లలకు కరాటే శిక్షణను అందించడం జరిగింది. ఎలాంటి కష్ట పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనే విధంగా ధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఖాకీ కిడ్స్ పేరుతో ప్రారంభించమైనా కార్యక్రమాన్ని విద్యార్థులతో ట్రాఫిక్ నియమ నిబంధనలపై మరియు సైబర్ క్రైమ్ నేరాలను జరగకుండా అరికట్టేందుకు ఇప్పటివరకు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 190 పాఠశాలల్లో 15వేల మంది విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్య పరచడం జరిగింది. దీంతో జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను మరియు సైబర్ నేరాలను తగ్గించేందుకు జిల్లా పోలీస్ శాఖ చేస్తున్న వినూత్న ప్రయత్నం.

ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి గారు : మైనర్ డ్రైవింగ్ కౌన్సిలింగ్

"అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వారిని మరియు వారి తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడారు, మైనర్ డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలకు సరైన వయస్సు వచ్చేంతవరకు వాహనాలను ఇవ్వవద్దని సూచించారు. వయస్సు రాకముందే వాహనాల నడపడం వల్ల పిల్లలు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను సైతం ప్రమాదాలకు గురి చేసే అవకాశాలు ఉంటాయని ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్ డ్రైవింగ్ చేయనీయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది మైనర్ డ్రైవింగ్ చేసిన వారు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పార్క్ ప్రారంభం

విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమ నిబంధనలు నేర్చుకునేలా అణువుగా ఉండేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పార్కును రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డుపై ప్రయాణించే సమయంలో చేయవలసిన విధులు, సూచిక బోర్డుల వివరణ, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై సవివరంగా వివరించే విధంగా పార్కును రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి గజరావ్ భూపాల్ , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**ప్రమాదాలను నివారించాలి**

**- ప్రాణ నష్టాన్ని తగ్గించాలి**

**"అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ 2.0" కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర డిజిపి.**

**జిల్లా వ్యాప్తంగా పథకంలో నమోదు చేసుకున్న 5000 ఆటోలు**

**500 ఆటో డ్రైవర్లతో సమావేశం**

**తెలంగాణ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి.**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13, (విజన్ ఆంధ్ర) రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను, ప్రమాదాలలో మరణాలను తగ్గించేందుకు రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఆలోచన మేరకు ప్రారంభమైన నూతన కార్యక్రమం "అరైవ్ అలైవ్" . ఇందులో భాగంగానే ఆదిలాబాద్ జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో రోడ్డు ప్రమాదాలపై, వారు చేసే నిర్లక్ష్యాలను, రోడ్డు భద్రత నియమాలను తెలియజేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ, ప్రమాదాలను అరికట్టడం, నివారించడం జరుగుతుంది. జిల్లాలో మొట్టమొదటిసారిగా ఆటో డ్రైవర్లకు "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమాన్ని గత సంవత్సరం ప్రారంభించగా, స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి చే "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ 2.0" అనే కార్యక్రమం ప్రారంభించబడింది. దీని ప్రధాన లక్ష్యం ప్రయాణికుల, ప్రజల ధన,మాన, ప్రాణాల రక్షణ, భద్రత. ఈ పథకంలో భాగంగా ఆటో డ్రైవర్ల కు, యజమానులకు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో, ఆటోలలో ముందు భాగంలో వెనుక భాగంలో క్యూఆర్ కోడ్, జిల్లాలో ఆటోకు కేటాయించిన ప్రత్యేక గుర్తింపు నంబర్ కనబడే విధంగా అతికించడం. రిజిస్ట్రేషన్ చేసుకున్న 350 రూపాయలతో ఒక లక్ష రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం, ఆటో లోపలి భాగంలో ప్రయాణికులకు ఆటో నడిపే వ్యక్తి పూర్తి వివరాలు, ఒక క్యూఆర్



కోడ్ కనపడే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. అత్యవసర సమయంలో మహిళలు, ప్రయాణికులు క్యూఆర్ కోడ్ ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చు. ప్రయాణికులను, మహిళలను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడం కోసం ఈ నూతన కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించడం జరిగింది. మొదటి విడతలో జిల్లాలో 3600 ఆటోలు నమోదు చేసుకోగా, రెండవ విడతలో 2000 వరకు ఆటోలు నమోదు చేసుకోవడం జరిగిందని, సోమవారం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న 500 ఆటోలకు సంబంధిత గుర్తింపు పత్రాలను, స్టిక్కర్లను అందజేయడం జరిగింది. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తప్పకుండా ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని తెలిపారు. యూనిఫామ్ వల్ల గుర్తింపు లభిస్తుంది తెలిపారు. ఆటో లలో అధిక మొత్తంలో ప్యాసింజర్లను ప్రయాణించకుండా పర్యవేక్షించాలి అన్నారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, వాహనాలను నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా వారం రోజులపాటు "అరైవ్ అలైవ్" ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి గజరావ్ భూపాల్ , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గతంలో లొంగిపోయిన మాజీ మావోయిస్టు సభ్యులకు ఇళ్ల స్థలాలు

**అమర పోలీసు కుటుంబానికి సాయం, కారుణ్య నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర డి.జి.పి.బి.శివధర్ రెడ్డి**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13 (,విజన్ ఆంధ్ర): గతంలో జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ సిపిఐ మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇళ్ల స్థలాలు అందజేయడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా బోథ్ దళానికి చెందిన కొమరం సుశీల ఏ రూపక్క 29.01.1992 న లొంగిపోగా, కుంటాల/బోథ్ దళాలకు చెందిన కుమరం సక్కుబాయి ఏ వసంతక్క 24.04.2001 న లొంగిపోయారు. ఈ ఇద్దరు లొంగిపోయిన సభ్యులకు రావలసిన లబ్ధులు కల్పించి, సోమ వారం రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడలో ఇళ్ల స్థలాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా, అల్లంపల్లి ఫైరింగ్ ఘటనలో మరణించిన పీసీ జె. ముకుందరావు కుటుంబానికి అండగా, మావల మండలం దుబ్బగూడా గ్రామంలో ఇంటి స్థలం పట్టా పాస్‌బుక్‌ను ఆయన భార్య విమల కి అందజేశారు.

ఆలంపల్లి ఘటన..

1987 సంవత్సరంలో కడెం మండలం ఆలంపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, పోలీసుల మధ్య భీకరమైన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఎస్సైలతో సహా 11 మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారు. ఆలంపల్లిలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి మావోయిస్టుల గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో, మావోయిస్టులు పన్నాగంతో పోలీసులను రప్పించి పైశాచికంగా తుపాకులతో కాల్చారు. ఉమ్మడి జిల్లాలో ఇదే అతిపెద్ద ఎన్ కౌంటర్, ఈ ఘటన జ్ఞాపకార్థం పోలీస్ హెడ్ క్వార్టర్ లో మూడంతస్తుల భవనం అలంపల్లి కాంప్లెక్స్ నిర్మించడం జరిగింది. ఇక



కారుణ్య నియామకాల కింద, విధుల్లో ఉండగా మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం సాయం అందించింది. ఏ.ఆర్.హెచ్.సి. ఆర్. దిగంబర్ 2025లో గుండెపోటుతో మృతిచెందగా, SBI శాలరీ ప్యాకేజీ కింద రూ.10 లక్షలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.శివాజీ 2026లో అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుమారుడు పృధ్వికి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ రమణ రెడ్డి 2025లో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యుడికి కూడా రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం లొంగిపోయిన మాజీ మావోయిస్టు సభ్యుల పునరావాసానికి, అలాగే విధుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా నిలుస్తోందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి గజరావ్ భూపాల్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిఘ నేత్రంలో ఆదిలాబాద్ జిల్లా

**490 నూతన సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ వ్యాప్తంగా నేరాలు జరగకుండా జరిగిన నేరాలు ఛేదించడానికి పూర్తిగా నిఘా నేత్రంలో రావడానికి దాదాపు ఆదిలాబాద్ పట్టణంలో నూతనంగా మరియు అదనంగా 207 సిసిటీవీ కెమెరాలు మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాలలో, గ్రామాలలో నూతనంగా 283 సీసీటీవీ కెమెరాలను సోమ వారం రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి స్థానిక పట్టణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 700 సిసి టీవీ కెమెరాలతో పర్యవేక్షణ కొనసాగుతుంది. నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకంగా ఉంటూ, ఒక కెమెరా 100 మంది పోలీసు సిబ్బందితో సమానంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రజలు, వ్యాపార సంస్థలు, తమ గ్రామాలలో పట్టణాలలో వీధులలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేరస్తులు సీసీటీవీ కెమెరాలు ఉన్న ప్రదేశాలలో నేరాలను చేయడానికి భయపడతారని తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద



నేరాల నియంత్రణ 24 గంటలు క్రమం తప్పకుండా జరుగుతూ ఉంటుందని, నేరాలను నియంత్రించేందుకు నిష్ణాతులైన పోలీసు సిబ్బంది అనుక్షణం పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక,శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా ఎక్సలెన్స్ అవార్డు-2026' ఆదిలాబాదు జిల్లా రవాణా శాఖ కైవసం - అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13, (విజన్ ఆంధ్ర) రోడ్డు భద్రతపై ఆదిలాబాద్ జిల్లా యంత్రాంగం, రవాణా శాఖ చేపట్టిన వినూత్న ప్రచారానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. రవాణా రంగంలో విశేష కృషి చేసినందుకు గాను ఆదిలాబాద్ జిల్లాకు 2వ జాతీయ రోడ్డు భద్రతా ఎక్సలెన్స్ అవార్డు-2026' దక్కింది. బెంగళూరులో జరిగిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని జిల్లా రవాణా శాఖ అధికారులు అందుకున్నారు. క్షేత్రస్థాయిలో రవాణా నిబంధనల అమలుతో పాటు, ప్రజల మనసులను హత్తుకునేలా చేపట్టిన ఈ కార్యక్రమాల అమలుతో జాతీయ స్థాయి పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా సోమవారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో రవాణా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు దక్కిన ఈ గౌరవం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఇదే ఉత్సాహంతో జిల్లాలో రోడ్డు భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ఆయన సూచించారు. అనంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ ఏప్రిల్ 13 నుండి 18వ వరకు నిర్వహించే వారోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక కరపత్రాలు, స్టిక్కర్లు, బ్యానర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి రవీందర్ కుమార్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీనివాస్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కె. హరీంద్ర కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం, డిఎం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

**రహదారి భద్రతపై అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు ఏప్రిల్ 13(విజన్ ఆంధ్ర ప్రతినిధి): రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం అని, రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమశీ అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు - 2026' పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు 13నుండి వారం రోజుల పాటు 18 వ తేదీ వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహించనునట్లు తెలిపారు. రహదారి ప్రమాదానికి గురైన వారిని కీలకమైన మొదటి గంటలో గోల్డెన్ హవర్ ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే వ్యక్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం "రహ-వీర్" పథకాన్ని ప్రవేశపెట్టిందని ప్రాణాలు కాపాడిన వారికి 25,000 నగదు బహుమతి అందజేయబడుతుందని, సహాయం చేసిన వారిపై ఎలాంటి పోలీసు లేదా చట్టపరమైన విచారణలు చేపట్టడం ఉండదని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధునిక సాంకేతికతను వాడుకుంటూనే, ట్రాఫిక్ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్, డిపిఓ వెంకయ్య, డిపిఆర్ఓ రఫిక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా ట్యాంక్ విమానానికి తూట్లు భారీగా నష్టం కలిగించిన ఇరాన్

లండన్,ఏప్రిల్13 : ఎంతో శక్తిమంతమైన, అధునాతనమైన అమెరికా యుద్ధ విమానాలకు పశ్చిమాసియాలో గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అమెరికా ఎంతో గొప్పగా చెప్పుకునే వైమానిక దళానికి ఇరాన్ యుద్ధంలో భారీ నష్టం సంభవించింది. పలు యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. వాటిల్లో కేసీ-135ఆర్ ట్యాంకర్ విమానం కూడా ఒకటి. తాజాగా ఓ కేసీ-135ఆర్ ట్యాంకర్ విమానం యూకేలోని ఆర్ఏఎఫ్ మిడ్లెన్ హాల్ ఎయిర్‌బేస్‌లో ల్యాండ్ అయింది. ఆ విమానానికి చాలా తూట్లు పడ్డాయి. విమానం పై భాగంలో మరమ్మత్తులు చేసిన గుర్తులు కూడా కనిపించాయి. యూకే ఏవియేషన్ ఫొటోగ్రాఫర్ ఆండ్రూ మెక్‌కెల్వీ ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## ప్రతి హిందువు ఆత్మీయ బంధువుగా తరలి రండి....
### కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్...!



ఈనెల 18వ తేదీ శనివారం ములుగులో తలపెట్టిన భారీ హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించేందుకు కమిటీ సభ్యులు సోమవారం సెయింట్ ఆంటోనిస్ స్కూల్ ఆవరణంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంద్రకోట కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి ని ఆనుకొని ఉన్న మంజునాథపురంలో ఏర్పాటు చేయనున్న ఈ భారీ సమ్మేళన కార్యక్రమానికి మున్సిపాలిటీలోని 20 వార్డుల నుండి ప్రజలను సమాయత్తం చేస్తున్నారు. ఒక్కో వార్డ్ నుండి ఒక్కో కమిటీని ఎన్నుకొని వారికి కొన్ని బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇందులో భాగంగా కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులకు.నవధాన్యాలు కరపత్రంతోపాటు. ఓ జెండాను అందజేస్తామని ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంద్రకోట కుమార్ తెలిపారు. ఇప్పటివరకు దాదాపుగా అన్ని వార్డుల్లో సభ్యులను ఏర్పాటు చేశామని వారికి కొన్ని బాధ్యతలు కూడా అందజేశామని తెలిపారు. ఈ మేరకు సోమవారం కూడా మరికొన్ని కమిటీలు ఏర్పాటు చేశామని వారికి కూడా వార్డు బాధ్యతలను అప్పగించామని చెప్పారు. ములుగు జిల్లా కేంద్రంలో భారీ స్థాయిలో తలపెట్టిన హిందూ సమ్మేళన సమితి కార్యక్రమానికి ప్రతి హిందువు బంధువుగా తరలి రావాలని ఆయన కోరారు. ఆయన వెంట ఉత్సవ సమితి సభ్యులు ముక్కు సుబ్బారెడ్డి. భాష బోయిన మహేందర్. కంది జీవన్ రెడ్డి. వాంకుడోత్ జ్యోతి. మేకల సంపత్. పాడియా రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు ఉన్నత స్థానాలకు ఎదగాలి

**యువత ఉన్నత లక్ష్యాలను ఛేదించేందుకు అధునాతన లైబ్రరీ ప్రారంభం.**
**ఆదివాసీలతో మమేకమై సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర డిజిపి, పోలీసు అధికారులు.**
**పోటీ పరీక్షలకు దీటుగా 350 పుస్తకాలతో లైబ్రరీ ప్రారంభం.**
**ఆదివాసీలతో పోలీసు మీకోసం కార్యక్రమం.**
**ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి రోడ్డు ప్రమాదాలను నివారించాలి.**
**రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని గ్రామస్తుల తీర్మానం.**





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ రూరల్ మండలం చించు ఘాట్ గ్రామం నందు ఆదివాసీలతో ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లా పోలీసు శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యంగా ఆదివాసి యువత ఉన్నత భవిష్యత్తును సాధించాలని, వారికి ప్రస్తుత సమాజంలో పోటీ పరీక్షలలో ఉన్నటువంటి పుస్తకాలతో అధునాతన లైబ్రరీని ప్రారంభించడం జరిగింది. మొదటగా సాంప్రదాయ డప్పు, వాయిద్యాల నడుమ రాష్ట్ర డిజిపి ని మరియు పోలీసు అధికారులను ఘన స్వాగతం పలికిన ఆదివాసీలు, కులదైవం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తదుపరి లైబ్రరీని ప్రారంభించిన రాష్ట్ర డిజిపి యువత అన్ని రకాల రంగాలలో అభివృద్ధి చెంది తమ గ్రామాలకు, జిల్లాకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ లైబ్రరీ నందు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న పోటీ పరీక్షలైన డీఎస్సీ, టిటిసి, ఎస్ ఎస్ బి, ఆర్ఆర్బి, గ్రూప్స్, జనరల్ నాలెడ్జ్, అకాడమీ పుస్తకాలను ఉంచడం జరిగింది. యువత ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు చేరాలని, ఉన్నత లక్ష్యాలను చేదించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా "పోలీసు మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించి పోలీసు శాఖ ఆదివాసీలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ ఉంటుందని హామీ ఇచ్చారు. సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొని ఆదివాసీలతో మమేకమయ్యారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు పోలీసుల మీకోసం కార్యక్రమంలో భాగంగా వారం రోజులపాటు నిర్వహించబడుతున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, బైక్ పై ప్రయాణించి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా వ్యవహరించాలని తెలిపారు. ఆదివాసీలకు ప్రత్యేకంగా హెల్మెట్లను పంపిణీ చేసి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలి అని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామస్తులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని, హెల్మెట్ లేనిదే వాహనాలు నడపమని, తీర్మానాన్ని చేసి తీర్మాన ప్రతిని రాష్ట్ర డిజిపి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది, ఆదివాసి పెద్దలు, సార్ మేడిలు, జిల్లా మేడి, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లింగ్ పాలసీపై మిల్లర్ల గళం

**ప్రభుత్వం ప్రవేశపెట్టిన2025 26 రబీ అగ్రిమెంట్ సరైంది కాదు.**
**సహజ నష్టాలకు మిలర్లను బాధ్యులను చేయటం సరికాదు .**
**సి.యం.ఆర్ డెలివరీ నిబంధనను సవరించాలి .**
**రైస్ మిల్లర్ అసోసియేషన్ ములు గు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్.**



ములుగు ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం మిల్లర్లతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి లో ఆర్డీవో కు వినతిపత్రం అందజేసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ , మిల్లర్స్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'రైస్ కస్టమ్ మిల్లింగ్ పాలసీ 2025–26'లోని పలు నిబంధనలు రైస్ మిల్లర్లకు భారంగా మారాయని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలిసి ఆర్డిఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో రైస్ మిల్లర్స్ తో కలిసి బాదం ప్రవీణ్ మీడియాతో మాట్లాడారు.కొత్త పాలసీలోని నిబంధనల్లో పారదర్శకత లోపించిందని అన్నారు. అధికారులకు విశేష అధికారాలు కట్టబెట్టేలా మిల్లర్ల హక్కులను కాలరాసే విధంగా సదురు పాలసీ లో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రారంభ దశలోనే భారీగా బ్యాంక్ గ్యారెంటీలు, సెక్యూరిటీ డిపాజిట్లు అడగడం వల్ల చిన్న, మధ్యతరహా మిల్లర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ధాన్యం నాణ్యతపై ప్రభుత్వానికి బాధ్యత లేకపోవడం, తేమ శాతం మరియు సహజ నష్టాలకు మిల్లర్లనే బాధ్యులను చేయడం అన్యాయమని చిన్నపాటి పొరపాట్లకు కూడా ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ (1955) కింద క్రిమినల్ కేసులు నమోదు చేసే నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. 100% సిఎంఆర్ డెలివరీ నిబంధనను సవరించాలని, రవాణా , నిల్వలో కలిగే నష్టాలకు తగిన వెసులుబాటు కల్పించాలని కోరారు. ప్రస్తుత పాలసీ మిల్లింగ్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేలా ఉందని, ప్రభుత్వం స్పందించి మిల్లర్లకు న్యాయం చేయని పక్షంలో మనుగడ కష్టమని తెలిపారు..ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గురిజాల సహోదర్ రెడ్డి, ట్రెజరర్ యెలగందుల మోహన్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ పాల్గొన్నారు.

## నేడు రాయని గూడెం, సర్వాపురం, రేపు రాజుపేట, మల్లూరు గ్రామాల్లో 'ప్రజా దర్బార్' కార్యక్రమం
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మండలం రాయని గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు, సర్వాపురం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ సాయంత్రం 6 గంటలకు, మంగపేట మండలం రాజుపేట గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు, మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యం లో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో ములుగు మండలంలోని రాయినిగూడెం సర్వపూర్, మంగపేట మండలం రాజుపేట మల్లూరు గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, నాలుగు గ్రామాలకు చెందిన ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చుని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్ పి, డి ఎఫ్ ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖ ల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధత మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు..



సూర్యాపేట ఏప్రిల్ 14:(విజన్ ఆంధ్ర): వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఇట్టి చలివేంద్రాల ఏర్పాటుకు సుధాకర్ గ్రూప్ అఫ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సహకరించడం అభినందనియమని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట, 48వ వార్డు కూరగాయల మార్కెట్ వద్ద సుధాకర్ గ్రూప్ అఫ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హనుమంత రెడ్డి,సుధాకర్ ప్రోడక్ట్స్ అఫ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ మీలా మహదేవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు రోజురోజుకు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలి వేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వడదెబ్బ, డిహైడ్రేషన్ వంటి సమస్యలు రాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి కాలంలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్లు కొనతం రాజేష్, వెలుగు వెంకన్న, మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ ప్రసాద్, పివిసి శర్మ, కోడి శివ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సమాజ ప్రగతి - మానవత్వానికి మణిదీపం
## సమానతకే సరిరూపం- విశ్వ మహనీయుడు -అంబేద్కర్

**ప్రపంచ మేధావి అంటరానితనం నిర్మూలన కోసం తన జీవితాన్ని సైతం ఫణంగా పెట్టిన మహా మహా మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహనీయుల మాటల్లో చరిత్ర తో పాటు ఆయన ఘనతను తెలుసుకుందాం.**

ములుగు ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా. వారి మాటల్లో ఆ మహానుభావుడు చరిత్ర, ఆశయ సాధన తెలుసుకుందాం..

భారతదేశ చరిత్రలో సమానత్వం, న్యాయం, మానవత్వం అనే విలువలకు జీవం పోసిన మహామనిషి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. ఆయన జీవితం ఒక సాధారణ వ్యక్తి ఎలా మహోన్నతుడిగా ఎదిగి సమాజ మార్పుకు దీపస్తంభంగా నిలవగలడో చూపిన గొప్ప ఉదాహరణ. అణగారిన వర్గాలకు గౌరవప్రదమైన జీవితం కల్పించేందుకు ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. ఒక్క అడుగుతో ప్రారంభమైన ఈ పోరాటం సమాజ మార్పుకు మహత్తర ఉద్యమంగా మారి, ఈరోజు భారతదేశానికే కాక ప్రపంచానికీ ఆయనను గొప్ప నాయకుడిగా నిలిపింది.

ఆయన పోరాటం సమానత్వం కోసం, ఆయన పోరాటం స్వేచ్ఛ కోసం, ఆయన పోరాటం జీవన గౌరవం కోసం. ఆయన పోరాటం మన కోసం, అందరి కోసం. ఎన్నో అవమానాలు, కష్టాలు, ఒడిదుడుకులు ఎదురైనా ఆయన వెనుదిరగలేదు. సమాజానికి పట్టిన చీడపీడలను వేళ్లతో పీకేయాలనే సంకల్పంతో నిరంతరం కృషి చేశారు. సమాజంలో అసమానతలు తొలగి, ప్రతి మనిషికి సమాన హక్కులు కలగాలని ఆయన కలగన్నాడు. ఈరోజు కూడా ఆ కలను నెరవేర్చడం మన బాధ్యత.

జననం,బాల్య జీవితం: డాక్టర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంబాడవే గ్రామంలో జన్మించారు. ఆయన అసలు పేరు భీమరావు రాంజీ అంబావడేకర్. తండ్రి రాంజీ మాలోజీ సక్పాల్ బ్రిటిష్ ఆర్మీలో పనిచేసేవారు. తల్లి భీమాబాయి. కుటుంబం ఆర్థికంగా బలహీనంగా ఉండటం వల్ల చిన్నప్పటి నుంచే కష్టాలను ఎదుర్కొన్నారు. బాల్యంలోనే ఆయన అంటరానితనం అనే సామాజిక అన్యాయాన్ని అనుభవించారు. పాఠశాలలో ఇతరులతో కలిసి కూర్చోనివ్వకుండా బయట కూర్చోబెట్టడం, నీళ్లు తాగాలంటే ఇతరులు పోస్తేనే తాగాల్సిన పరిస్థితిఇవి ఆయన చిన్ననాటి బాధలను తెలియజేస్తాయి. కానీ ఈ అవమానాలు ఆయనను నిరుత్సాహపరచలేదు; సమాజాన్ని మార్చాలనే సంకల్పాన్ని మరింత బలపరిచాయి.

విద్యాభ్యాసం, ఆయనలోని ప్రతిభ : 1907లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన అంబేద్కర్, బరోడా మహారాజా గైక్వాడ్ ఇచ్చిన స్కాలర్షిప్‌తో ఉన్నత విద్యకు అడుగుపెట్టారు. 1913లో అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరి ఆర్థిక శాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించారు. అనంతరం లండన్‌లో కూడా చదివి డాక్టరేట్ పొందారు. ఆయన అనేక భాషల్లో ప్రావీణ్యం సంపాదించి, ఆర్థిక శాస్త్రం, న్యాయశాస్త్రం, రాజకీయ శాస్త్రం వంటి రంగాల్లో విశేష పాండిత్యాన్ని ప్రదర్శించారు. ఇది ఆయనను ప్రపంచ స్థాయి మేధావిగా నిలిపింది.

సామాజిక పోరాటం : డాక్టర్ అంబేద్కర్ జీవితకాలం అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు.

"బోధించు సమీకరించు సంస్కరించుకో" అనే ఆయన సందేశం సమాజానికి మార్గదర్శకం.

ముక్ నాయక్ పత్రిక స్థాపన బహిష్కృత భారతీయ పత్రిక ప్రారంభం

మహడ్ సత్యాగ్రహం : కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాలు

ఈ ఉద్యమాల ద్వారా ఆయన సమానత్వం కోసం నిరంతరం కృషి చేశారు.

భారత రాజ్యాంగ రూపకర్త : స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగ రచనా కమిటీకి అధ్యక్షుడిగా పనిచేసి, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల విలువలను రాజ్యాంగంలో ప్రతిష్ఠించారు. భారతదేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో నడిపే బలమైన పునాది ఆయన వేసారు.

సమాజానికి ఇచ్చిన సందేశం

డాక్టర్ అంబేద్కర్ పోరాటం డబ్బు కోసం కాదు; మానవత్వం కోసం.

ఆయన సందేశం స్పష్టంగా చెబుతుంది:

విద్యతోనే విముక్తి ఐక్యతతోనే బలం

సమానత్వంతోనే సమాజ ప్రగతి

ప్రస్తుత సమాజం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని అసమానతలను తొలగిస్తూ ముందుకు సాగాలి. ఆయన చూపిన మార్గం సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శి. డాక్టర్ అంబేద్కర్ జీవితం మనకు స్ఫూర్తి అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యం, సమాజాన్ని మార్చే సంకల్పం, మానవత్వాన్ని నిలబెట్టే విలువల సమాహారం. ఆయన చేసిన సేవలు తరతరాలకు ప్రేరణగా నిలుస్తాయి. అందుకే ఆ మహానుభావుడి ఆశయ సాధన కోసం కులాలకు మతాలకు అతీతంగా,అసమానతలను రూపు మాపే విధంగా,నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయంగా. సమాజ శ్రేయస్సే తన శ్రేయస్సే అనే నినాదాన్ని ప్రేరణగా భారతదేశంలోని ప్రతి పౌరుడు కచ్చితంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన వైపు అడుగులు వేయాలని కోరుకుందాం.



సామాజికవేత్త ఓదెల చంద్రమౌళి

## ఉపాధి హామీలో ఉత్తమ ప్రతిభ
### ఫీల్డ్ అసిస్టెంట్లను సత్కరించిన జిల్లా కలెక్టర్ కె. హరిత



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్ 13: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా జిల్లాలో అత్యధికంగా కూలీల సమీకరణ లేబర్ మొబిలైజేషన్) చేపట్టి, లక్ష్య సాధనలో విశేష కృషి చేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సముదాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ప్రతిభ కనబరిచిన ఫీల్డ్ అసిస్టెంట్లను శాలువాతో ఘనంగా సత్కరించి, వారికి జ్ఞాపికలను (నాగదును) బహుమతిగా అందజేశారు.

కూలీల సంఖ్యను మరింత పెంచాలి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు జిల్లాలో ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో కూలీల సమీకరణను ఇంకా ముమ్మరం చేయాలని ఆమె అన్నారు ప్రస్తుతం సాధించిన పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, రాబోయే రోజుల్లో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (DRDO) బి. దత్తారావు రావు, తిర్యాణి ఎంపీడీఓ వి. మల్లేష్, ఏపీఓ (APO) లతో పాటు సంబంధిత మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**- అత్వెల్లిలో అరైవ్ అలైవ్ కార్యక్రమం**
**- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత**
**- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర ) : రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. కుటుంబ యజమానికి జరగరానిది జరిగితే ఆ కుటుంబం అంతా రోడ్డు పాలవుతుందని ఆయన హెచ్చరించారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల అత్వెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అర్థ విజయలక్ష్మి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, పోలీస్ శాఖ "అరైవ్ అలైవ్" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, నేతృత్వంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న ఈ అవగాహన వారోత్సవాల మొదటి రోజున, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ప్రాణం విలువైందని, రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నిబంధనలు అమలు చేయడం వల్ల మాత్రమే కాకుండా, ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే ప్రమాదాలను అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు కేవలం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్ వాడటం వంటి చిన్నపాటి నిర్లక్ష్యాలే పచ్చని కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే "అరైవ్ అలైవ్" ప్రధాన ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఇతర శాఖలు సమన్వయంతో పని చేస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన 8 నుండి 9 మంది సభ్యులతో 'గ్రామ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ లను' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, డాక్టర్లు, అంగన్‌వాడీ ఆశా వర్కర్లు, యువజన సంఘాలతో పాటు కనీసం ముగ్గురు మహిళా సభ్యులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, వీరంతా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసి ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ప్రతి ఎస్ హెచ్ ఓ ఎంపీడీవో తమ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, తెరిచి ఉన్న బావులను మూసివేయడం, రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించడం వంటి పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టాలని ఆదేశించారు. ట్రాక్టర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ముఖ్యంగా చీకటి ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం మరియు రోడ్ల సమతలీకరణకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రచారం కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, సమాచారాన్ని వేగంగా చేరవేస్తామని ఎస్పీ గారు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు, నిబంధనల పాటింపునకు సంబంధించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమ శంకర్ ప్రసాద్ గారు,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,వికారాబాద్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్ గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర పోలీస్ అధికారులు, వివిధ శాఖల సమన్వయకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పిర్యాదుల పై అధికారులుసత్వరమే పరిష్కరించాలి..

**అదనపు కలెక్టర్ కె సీతారామారావు..**



సూర్యాపేట ఏప్రిల్ 14:(విజన్ ఆంధ్ర) : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యలకి సంబందించి 40 దరఖాస్తులు, మున్సిపాలిటీ 13, డిపిఓ 5, డి డబ్ల్యు ఓ 2, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 95 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిఆర్డిఓ అడిషనల్ పీడీ సురేష్ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి సురక్షిత ప్రయాణమే లక్ష్యం జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13, : రోడ్డు భద్రత నియమాలు పాటించండి సురక్షిత ప్రయాణమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ కె. హైమావతి రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని, అందుకోసం రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు. సోమవారం కొండపాక మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన “అరైవ్-అలైవ్” కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలోనే రహదారి భద్రతపైప్రతిజ్ఞచేయించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద ప్రతి వారం ఒక ప్రత్యేక థీమ్తో కార్యక్రమాలునిర్వహిస్తోందన్నారు. ఈ నెల 13 నుండి 18 వరకు “రోడ్డు భద్రత వారంగా” అరైవ్-అలైవ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వాహనదారులు ఇంటి నుండి బయలుదేరి క్షేమంగా తిరిగి ఇంటికి చేరడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు.గ్రామస్థాయిలో రహదారి భద్రతను బలోపేతం చేసేందుకు సర్పంచ్, ఏఎన్ఎం, సమాఖ్య సభ్యులు, వార్డు సభ్యులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీలు గ్రామాల్లో చెడు రహదారులను గుర్తించడం, రోడ్డుపక్కన ఉన్న చెట్లు, పొదలను తొలగించడం, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగావ్యవహరించాలని పేర్కొంటూ, రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. అధిక వేగం, ఓవర్లోడ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘన వంటి చర్యలుప్రమాదాలకు దారి తీస్తాయని తెలిపారు. వాహనాలు సరిగా నిర్వహణలో ఉండాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రమాదాల సమయంలో టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా సహాయం పొందవచ్చని, బాధితులను రక్షించిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహక నగదు అందిస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో రహదారి భద్రతపై చర్చించి అవగాహన పెంపొందించుకోవాలని,ప్రమాదాలునివారించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం “అరైవ్-అలైవ్” కార్యక్రమానికిసంబంధించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శంకర్ నారాయణ, గ్రామ సర్పంచ్ మంచాల నవీన, ఎంపీఓ, తహసీల్దార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒకే సంస్థలో ఒకటే రూలు అమలు చేయాలి..



సూర్యాపేట ఏప్రిల్ 13:(విజన్ ఆంధ్ర) విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలపై ప్రభుత్వం ఒకే సంస్థలో ఒకటే రూలు అమలు చేయాలని టివిఏఈ జేఏసీ సూర్యాపేట డివిజన్ చైర్మన్ గణేష్ బాబు, కన్వీనర్ సిహెచ్ తిరుపతయ్య, కో కన్వీనర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద విద్యుత్ ఆర్టిజన్, అను మ్యన్డ్, పీస్ రేటు కార్మికులు 6వ రోజు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులందరికీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని అన్ని అర్హతలు కలిగి ఉండి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఇబ్బందులు పడుతున్నామన్నారు. విద్యుత్ ఆర్టిజన్లు, బిల్ కలెక్టర్లు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని, వారికి స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేసి ఏపీఎస్ఈబీ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టివిఏఈ జేఏసీ జిల్లా మహిళా విభాగం నాగమణి, డివిజన్ మహిళా విభాగం దీప్తి, వెంకన్న, నరేందర్, మారయ్య, రవీంద్ర చారి, శ్యామ్, మురళి, ఇబ్రహీం, రాంబాబు, నాగరాజు, శివలీల, లక్ష్మి, శ్రీవిద్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల- అంతర్గాం గోదావరి పై వంతెన నిర్మించాలి

**- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**
**- బీజేపీ ఆధ్వర్యంలో గోదావరి వంతెన పోరు**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13,(విజన్ ఆంధ్ర) : మంచిర్యాల - అంతర్గాం మధ్య గోదావరి పై వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణం ఐబీ చౌరస్తాలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలంలోనే గోదావరి పై వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ వంతెన నిర్మిస్తే బస్ లో గోదావరిఖని నుండి వెళ్లే పేద ప్రజలకు ఒక్కొక్కరికి రానుపోను వంద రూపాయల మిగులుతాయని అన్నారు. ఇక్కడ వంతెన నిర్మించకపోవడం వల్ల ఏడాదిలో ఏనబై నుండి వంద కోట్ల రూపాయల వరకు ప్రజల పై భారం పడుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పది సంవత్సరాలు వంతెన నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తే, ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే తన స్వార్థ ప్రయోజనాల కోసం కమిషన్లకు కక్కుర్తి పడి ఇక్కడ వంతెన నిర్మించకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే మంచిర్యాల- అంతర్గం మధ్య వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైన మంచిర్యాల- అంతర్గం మధ్య వంతెన నిర్మాణం వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బోట్ల అనిత, గాజుల ముఖేష్ గౌడ్, నాయకులు దుర్గం అశోక్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, పట్టి వెంకట కృష్ణ, కమలాకర్ రావు, కోడి రమేష్, ఆకుల అశోక్ వర్ధన్, సంజీవ్ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రవర్తి, గడ్డం స్వామి రెడ్డి, జయరామ రావు, సప్పిడి నరేష్, ముక్కల్ల కుమార్, నాంపల్లి శ్రీనివాస్, బైరం లక్ష్మి, గుర్రాల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రెబెలియన్ క్రికెట్ క్లబ్ 250 మ్యాచ్‌ల మైలురాయి

హైదరాబాద్, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్లో వేగంగా ఎదుగుతున్న క్రికెట్ క్లబ్‌లలో ఒకటైన రెబెలియన్ క్రికెట్ క్లబ్, కొంపల్లిలోని ఎన్బి క్రికెట్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించిన వేడుకలో 250 మ్యాచ్‌లు పూర్తి చేసిన ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లు క్లబ్ ప్రతినిధులు తపన్, శ్రీనివాస్, సిబో మరియు ఈశ్వర్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ 2019లో స్థాపించబడిన రెబెలియన్ క్రికెట్ క్లబ్, హైదరాబాద్ పోటీ క్రికెట్ సర్క్యూట్‌లో అతి తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసిందన్నారు. అతి తక్కువ కాలంలోనే, ఈ క్లబ్ 126 మ్యాచ్ విజయాలను నమోదు చేయడంతో పాటు 46 టోర్నమెంట్లలో చురుకుగా పాల్గొందని చెప్పారు. నిలకడైన ప్రదర్శన, పోటీతత్వాన్ని ప్రదర్శిస్తూ, ఈ జట్టు 27 ఫైనల్స్‌కు చేరుకుని, 18 టోర్నమెంట్ టైటిళ్లను కైవసం చేసుకుందని అన్నారు. ఎన్.బీ కార్పొరేట్ లీగ్ నిర్వాహకుడైన భరత్‌కు, జట్టు స్పాన్సర్ అయిన డేవ్రీ మేనేజింగ్ డైరెక్టర్ జిగ్నేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# మల్టీ పర్పస్ హాల్ ను ప్రారంభించిన పీఏసీ చైర్మన్

**- ఆరెకపూడి గాంధీ**





శేరిలింగంపల్లి.ఏప్రిల్ 13: (విజన్ ఆంధ్ర) : చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో గల సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ హాల్ ను మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి నార్నె శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్‌కు చెందిన లయన్ ఘట్టమనేని బాబు రావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానంలో స్మార్ట్ బోర్డు సాంకేతికతతో కూడిన ఆధునిక తరగతి గదులు అత్యవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి, మెరుగైన ఫలితాల సాధనలో కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. సరస్వతి శిశుమందిరాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి దిద్దడానికి గాను శిశు మందిర్ పాఠశాల అభివృద్ధి కి సహకరించిన దాతలను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని, వీరిని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని సమాజ హితం తమకు తోచిన విధంగా సహాయపడలని మల్టీపర్పస్ హల్ నేటి తో అందుబాటులోకి వస్తుంది అని , విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో , సడలని పట్టుదలతో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని , మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు సమాజం గర్వపడేలా మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి గొప్ప విజయాలు సాధించాలని హాల్ నిర్మాణానికి ఉదారంగా విరాళాలు అందించిన విజేత సూపర్ మార్కెట్ చైర్మన్ మానుకొండ జగన్మోహన్ రావు యు.వి. రమణ మూర్తి గ కోడే లీలావతి మరియు కోడే గోపాలరావు , రావిపాటి స్వప్న వలిగే పవన్ కుమార్ తదితర దాతలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అలాగే, ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు సహకారం అందించిన ఇతర దాతలను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ , నాయకులు జనార్దన్ రెడ్డి, శేఖర్ రెడ్డి మరియు పాఠశాల అధ్యక్షుడు శ్రీ వంగల్లు రామచంద్రారెడ్డి , ట్రెజరర్ శ్రీ జి. నాగభూషణరావు ఉపాధ్యక్షుడు శ్రీ కె. సుదీప్ రెడ్డి సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. నరేంద్ర ప్రసాద్ , సభ్యులు శ్రీ ధీరజ్ కుమార్ , శ్రీపాల్ రెడ్డి దుర్గా మహేశ్వరావు పాల్గొన్నారు.

# వడగాలుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలో రానున్న వారం రోజుల్లో భారీగా వడగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అన్ని జిల్లా శాఖల అధికారులతో ఎండాకాలం వడగాలులపై సమావేశం నిర్వహించి, అధికారులకు తగు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న వారం రోజుల్లో భారీగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతతో వడగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వడగాలుల విషయంపై అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజలకు ఎండల వేడిమి నుంచి ఉపశమనం కల్పించే విధంగా అక్కడక్కడ తాగునీటి కోసం చలివేంద్రాలని ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు కూడా బయటకు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ తమ వెంట తాగునీటి కోసం బాటిల్ వెంటబెట్టుకొని వెళ్లాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా కూలీలకు పని ప్రదేశాల్లో చల్లని తాగునీరు సహా చలువ నీడ కోసం టెంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా ఉపాధి హామీ పథకం పని ప్రదేశాల్లో నీరు ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేదని దృష్టికి వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు కూడా మధ్యాహ్నం ఎండవేళల్లో వ్యవసాయ పనులకు వెళ్ళవద్దని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సరఫరా లో ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ప్రజలందరికీ ఎండాకాలంలో సరైన సమయానికి నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎండ వేడిమి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరణ చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జెడ్పి సీఈవో యాదయ్య, డిఎస్పీ బాలాజీ నాయక్, డిటిఓ మానస, డి ఆర్ డి ఓ ఉమాదేవి, సిపిఓ హరికృష్ణ, ఇతర జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పాటించని వారిపై కఠిన చర్యలు

**- ఏప్రిల్ 16న మండల స్థాయి ‘ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక’ను పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నేటి నుంచి ఈ నెల 18వ తేదీ వరకు నిర్వహించనున్న ‘అరైవ్ అలైవ్‘ రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ ‘అరైవ్ అలైవ్‘ రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నేటి నుంచి ఈ నెల 18వ తేదీ వరకు నిర్వహించనున్న ‘అరైవ్ అలైవ్‘ రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. వారోత్సవాల్లో మొదటి రోజైన నేడు అన్ని మండలాల పరిధిలోని గ్రామాల్లో గ్రామస్థాయి రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. కమిటీలను ఏర్పాటు చేసి అందుకు సంబంధించిన నివేదికను తనకు రేపటిలోగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా కమిటీల్లో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్య చేసి ఆయా గ్రామాల్లో ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్న స్థలాలు గుర్తించాలన్నారు. తద్వారా ఆయా ప్రదేశంలో ప్రమాదం జరగకుండా నివారించేందుకు చర్యలు చేపట్టవచ్చు అన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో ప్రజలు తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 14వ తేదీన జిల్లాలోని అన్ని మండలాల్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. 16వ తేదీన మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ట్రాఫిక్ నియమాలు పాటించని వారికి, రోడ్డు భద్రత నియమాలు పాటించని వారికి చలానాలు కఠినంగా విధించాలన్నారు. అదేవిధంగా ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే చేయాల్సిన పనులపై కూడా పౌరులకు అవగాహన కల్పించాలని సూచించారు. సీటు బెల్టు పెట్టుకోకుండా, హెల్మెట్లు ధరించని, రోడ్డు భద్రత నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సంవత్సరం గత మూడు నెలల్లో 24 రోడ్డు ప్రమాదాల్లో 25 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, కాబట్టి రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు నిబంధనలను ఉల్లంగించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై పూర్తి అవగాహన కల్పించే విధంగా ఈ వారోత్సవాల్లో భాగంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. పోలీసు శాఖ, రవాణా శాఖ, ఆర్ అండ్ బి శాఖ, వైద్యశాఖల అధికారులు ఈ వారోత్సవాలను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 16న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించ తలపెట్టిన మండల స్థాయి ప్రజా పాలన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇటీవల నిర్వహించిన గ్రామసభల మాదిరిగానే మండల స్థాయిలో సభలు నిర్వహించాలని సూచించారు. ఈ మండల స్థాయి కార్యక్రమానికి ప్రజలకు ఈ రెండున్నరేళ్ళలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని మండల స్థాయి అధికారులకు సూచించారు. అదేవిధంగా కార్యక్రమం నిర్వహణకు అనువైన సభా స్థలాన్ని ఆయా మండలాల్లో గుర్తించుకొని తగు ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా ప్రజలకు వివరించే సమాచారం పై కరపత్రాలను ముద్రించి సభ నిర్వహించే రోజున వారికి అందజేయాలని సూచించారు. ఆ పాంప్లెంట్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు అన్ని పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అదే కార్యక్రమంలో రహదారి భద్రత నియమాల పైన కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జెడ్పి సీఈవో యాదయ్య, డిఎస్పీ బాలాజీ నాయక్, డిటిఓ మానస, డి ఆర్ డి ఓ ఉమాదేవి, సిపిఓ హరికృష్ణ, ఇతర జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన “కర్ణాటక సాహిత్య మందిరం“ 90 వ వార్షిక వేడుకలు



హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రముఖ కర్ణాటక సాహిత్య మందిరం, హైదరాబాద్ 90 వ సంవత్సర వార్షిక వేడుకలు శనివారం, ఆదివారంనాడు చ3-4-168, సాహిత్య మందిర రోడ్, ఆడిటోరియం, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్ వేదికగా వైభవంగా, ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ హైదరాబాద్ సహకారంతో కర్ణాటక అభివృద్ధి అథారిటీ తెలంగాణ శాఖ హైదరాబాద్, కర్ణాటక సాహిత్య మందిరం ప్రెసిడెంట్ సురేంద్ర కలగేరి, సెక్రెటరీ నరసింహ మూర్తి, ట్రెజరర్ అదివ్యాచర్ నేతృత్వంలో కర్ణాటక సాహిత్య మందిరం 90 వ సంవత్సర వార్షిక రెండు రోజుల వేడుకల ఆనందోత్సవాల కార్యక్రమం మొదటిరోజు కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కన్నడ అతిథులను, ప్రముఖులను, కళాకారులను గౌరవించి వారిని సంస్థ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధేంద్ర కులకర్ణి, అధ్యక్షులు కర్ణాటక శిక్షణ,సుబ్బ రాము, ఎల్ డి జి ఎం , కర్ణాటక బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్. కాలేరు వెంకటేష్, ఎమ్మెల్యే , అంబర్‌పేట నియోజకవర్గం. ఉమా రమేష్ యాదవ్, కార్పొరేటర్, కాచిగూడ డివిజన్, రోహిన్ రెడ్డి పాల్గొని 90 ఏళ్ల లోగో ఆవిష్కరణ, “పరిచయ“ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం ‘హవ్యసి రంగభూమి‘ ఆర్. శ్రీనివాస్, బృందం (బెంగళూరు) వారిచే ప్రముఖ గీతాల గానం జరిగింది. అనంతరం సదస్సు (సింపొజియం ) కార్యక్రమంలో సోమన్న బెవినమరద, మాజీ ఎమ్మెల్యే, అధ్యక్షులు కన్నడ సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి ప్రాధికార సంస్థ, బెంగళూరు. డాక్టర్ లింగప్ప గోనాల్, డీన్ కళల విభాగం (ఫాకల్టీ అఫ్ ఆర్ట్స్ ), కన్నడ శాఖాధిపతి (హెచ్ ఒ డి ), ఓయూ (ఉస్మానియా విశ్వవిద్యాలయం), డాక్టర్ టి.హెచ్. లావ కుమార్, సభ్య కన్వీనర్ కర్ణాటక నాటక అకాడమీ, బెంగళూరు, డాక్టర్ ఆర్.వి. మంజునాథ్, అధ్యాపకులు కన్నడ విభాగం, ఎస్ .ఎస్. ప్రభుత్వ ప్రథమ శ్రేణి కళాశాల, బళ్లారి. పాల్గొన్నారు. కన్నడ సాహిత్యానికి హైదరాబాద్ కన్నడిగుల సేవలు అందించిన ప్రహ్లాద్ జోషి, పదవీ విరమణ పొందిన బ్యాంక్ అధికారి, కవి. సి. రమేష్ బాబు, పదవీ విరమణ పొందిన కర్ణాటక బ్యాంక్ అధికారి, కవి. గోన్వార్ కిషన్ రావు, పదవీ విరమణ పొందిన అధ్యాపకులు. మమత అరసికెరె, కవయిత్రి. ఏనుగు నరసింహారెడ్డి, సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, శశి కిరణ్ లను కన్నడ సాహిత్య మందిరం సభ్యులు సత్కరించారు. సాయంత్రం శాస్త్రీయ సంగీతం దమరుగ బృందం, బెంగళూరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శృతి పాటిల్, ఐఐఎస్ , సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, అనంతపూర్ వెంకటేష్, సీనియర్ న్యాయవాది, గోపాల్ త్రాసి, కవి. పాల్గొన్నారు. దిగ్విజయంగా జరిగిన ఈ 90 వ వార్షిక వేడుకలలో రెండవ రోజు ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ లింగప్ప గోనాల్, డీన్ కళల విభాగం (ఫాకల్టీ అఫ్ ఆర్ట్స్ ), విభాగాధిపతి (హెచ్ ఒ డి ) కన్నడ విభాగం, ఓయు హాజరయ్యారు. అనంతరం కవుల సమ్మేళనం కార్యక్రమంలో కవులు విశ్వేశ్వర ఎన్. మేటి, కవి, కార్యదర్శి కన్నడ సంఘం, ముంబై, సి. రమేష్ బాబు, పదవీ విరమణ పొందిన కర్ణాటక బ్యాంక్ అధికారి, కవి, గోపాల్ త్రాసి, కవి, గోన్వార్ కిషన్ రావు, పదవీ విరమణ పొందిన ఉపన్యాసకుడు, ప్రహ్లాద్ జోషి, పదవీ విరమణ పొందిన బ్యాంక్ అధికారి, కవి, గురురాజ్ కులకర్ణి, కవి, ధర్మేంద్ర పూజారి, సంపాదకులు శోధ వాణి, గిరీష్ జోషి, కవి, నాటక రచయిత,డాక్టర్ హరికృష్ణ మామిడి, రాష్ట్ర సంచాలకులు తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ పాల్గొన్నారు. మహిళా గోష్ఠి కార్యక్రమంలో హెచ్.ఎస్. నిఖిల, ఆచార్యులు (ప్రొఫెసర్ ) చలనచిత్ర అధ్యయనాల విభాగం, ఈ అఫ్ ఎల్ యు , హైదరాబాద్. ఉపన్యాసకులు తారామతి కులకర్ణి, కవి, సంస్కృత పండితురాలు. విజయలక్ష్మి బసవ, బహుభాషా కవి, ఆచార్యులు ఏటీసీ , హైదరాబాద్, సుమతి నిరంజన్ రావు, ఉపాధ్యక్షురాలు కన్నడ నాట్య రంగ, హైదరాబాద్, పరిమళ జోషి, కవి, ఆల్ ఇండియా రేడియో అనౌన్సర్, హైదరాబాద్, పరిమళ దేశపాండే, కవి, ఉపన్యాసకురాలు, ఆల్ ఇండియా రేడియో అనౌన్సర్, హైదరాబాద్, ప్రవీణ దేశపాండే, కవి, నాటక రచయిత్రి. పద్మ మత్మారి, కవయిత్రి , ఉష దిదిగి, కవయిత్రి, పీయూష పగడాల, కవయిత్రి, వై. జ్యోతి, కవయిత్రి పాల్గొన్నారు. ఈ 90 వ వార్షిక ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ కె.వి. నాగరాజ్ మూర్తి, అధ్యక్షులు -కన్నడ నాటక అకాడమీ, ప్రొఫెసర్ వి.బి. తారకేశ్వర్, ఆచార్యులు, విభాగాధిపతి - అనువాద అధ్యయనాల విభాగం, ఈ ఎల్ ఎఫ్ యు , హైదరాబాద్, హాజరయ్యారు అనంతరం కన్నడ నాటకం “కాలజ్ఞాని కనక“ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలలో కర్ణాటక సాహిత్య మందిరం సభ్యులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి.

## - జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఏప్రిల్– 13 ( విజన్ ఆంధ్ర ) : రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఏప్రిల్ 16న మండల స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సభల తరహాలో నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్‌ను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని తెలిపారు. ఉపయోగంలో లేని పాత ఫర్నిచర్, స్క్రాప్ వాహనాలను తొలగించాలని, ఫీల్డ్ సందర్శనల్లో ఇవి కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అరైవ్ అలైవ్‌లి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 30 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, అక్కడే 50 శాతం కంటే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ బ్లాక్ స్పాట్లను యుద్ధ ప్రాతిపదికన సరి చేయాలని, అలాగే కొత్తగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "రాహ–వీర్", "పీఎం రాహత్" పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రాహ వీర్ పథకం ప్రకారం ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్చిన వారికి 25 వేల రూపాయలు బహుమతి లభిస్తుందని, పీఎం రాహత్ పథకం ప్రకారం ప్రమాద బాధితులకు ఆసుపత్రుల్లో లక్షన్నర వరకు క్యాష్‌లెస్ చికిత్స అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచి గోల్డెన్ అవర్‌ను సమర్థవంతంగా వినియోగించి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాల బస్సులు, వాహనాల ఫిట్‌నెస్, డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితిని తప్పని సరిగా పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆర్టీఓ ను ఆదేశించారు. రోడ్డు భద్రతపై గ్రామ సభలను నిర్వహించాలని,ముఖ్యంగా లారీ డ్రైవర్లు వంటి కమర్షియల్ డ్రైవర్లకు కంటి పరీక్ష శిబిరాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని తెలిపారు.

# మండే ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కల్లూరు,ఏప్రిల్12(విజన్ ఆంధ్ర ) : సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు, ఈ సంవత్సరం వేసవిలో ఉష్ణోగ్రతలు చాలా తీవ్రంగా ఉండబోతున్నాయి కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని లేనిచో వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ సూచిస్తున్నారు

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎండలో ప్రయాణాలు శారీరక శ్రమ కలిగించే పనులు మానుకోవాలి అత్యవసరమైతేనే బయటకు రావాలి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్యలో బయటకు రాకుండా ఉండటం మంచిది ఎండలో బయట తిరిగేవారు తప్పనిసరిగా తలకు హెల్మెట్ ముఖానికి రుమాలు ధరించాలి తెల్లటి వదులైన నూలు వస్త్రాలను ధరించడం మంచిది ప్రయాణాల్లో కానీ ఇంట్లో ఉన్నప్పుడు కానీ తరచుగా మంచినీరు నిమ్మరసం లేదా మజ్జిగ రసాన్ని కొద్దికొద్దిగా తాగుతూ ఉండాలి నూనె పదార్థాలను మరియు బయట ఆహార పదార్థాలను మరియు మాంసాహారాన్ని తినడం వీలైనంతవరకు నివారించాలి తేలికగా జీరణమయ్యే కూరగాయలు పండ్లు పండ్ల రసాలు కొబ్బరి నీళ్లు మజ్జిగ రసం వంటివి ఎక్కువగా తీసుకోవాలి వేసవిలో మద్యపానం మరియు ధూమపానానికి దూరంగా ఉండాలి ఇంటిలో ఫ్యాన్లు కూలర్లు మరియు ఏసీలు వంటివి వినియోగించాలి ఇంటిలో ఎల్లప్పుడూ తలుపులు మరియు కిటికీలు తెరిచి గాలి వీచే విధంగా ఉంచాలి చిన్నపిల్లలు గర్భిణీలు వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి

### వడదెబ్బ లక్షణాలు

వడదెబ్బ తగిలిన వారిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం చెమటలు పట్టడం తలనొప్పి వికారం వాంతులు గుండె దడ ఆయాసం మతిభ్రమించడం స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయి వడదెబ్బ తగిలిన వారిని నీడ ఉన్న ప్రదేశానికి కానీ ఫ్యాన్ కిందకు కానీ తీసుకువచ్చి వస్త్రాలను వదులు చేసి తడిగుడ్డతో



శరీరాన్ని తుడవాలి ఓ ఆర్ ఎస్ ద్రావణం లేదా ఉప్పు చక్కెర కలిపిన నీటిని తాగించి వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలి బస్టాండులు ప్రభుత్వ కార్యాలయాలు ఉపాధి హామీ పనులు గ్రామపంచాయతీలు ఆరోగ్య ఉప కేంద్రాలు వంటి చోట్ల ప్రజల అవసరం కొరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచడం జరిగింది అని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో 'రెజోనెన్స్' విజయదుంధుభి

## - స్టేట్ ర్యాంకులతో విద్యార్థుల హవా



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర ) : రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ హన్మకొండలోని రెజోనెన్స్ విద్యాసంస్థలు ఘనవిజయం సాధించాయి. విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో మెరిసి, సంస్థ ప్రతిష్టను మరోసారి చాటారు.ప్రధాన ఫలితాలు, ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపీసీ): ముగ్గురు విద్యార్థులు 468/470 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. పొన్నాల వరుణ్ (2638101723) కంపెల్లి తనుశ్రీ (2638105044) దొనికెల సహస్ర (2638102106) ఇంటర్ మొదటి సంవత్సరం (బైపిసి): గుమ్మడవల్లి మహతి 438/440 మార్కులతో టాపర్‌గా నిలవగా, బంక వైష్ణవి, సఫియా కౌసర్, ధరావత్ లక్ష్మీప్రసన్న అత్యుత్తమ మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం: ఎంపీసీ విభాగంలో జి. సాయికీర్తన (995/1000), నార్రోజు హర్షల్ (994), దండె వర్ష (994) అద్భుత ప్రతిభ కనబర్చారు. బైపిసి విభాగంలో గంద్ర శ్రీజ (991), సుఫయా తబస్సుమ్ (989) అత్యుత్తమ మార్కులు సాధించారు. సంస్థ నుండి 11 మంది విద్యార్థులు స్టేట్ థర్డ్ ర్యాంకులు సాధించగా, 63 మంది విద్యార్థులు 465 కంటే ఎక్కువ, 241 మంది విద్యార్థులు 460 కంటే ఎక్కువ మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో రెజోనెన్స్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన బోధన వల్లే విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన జేఈఈ, నీట్ లతో పాటు ఇంటర్ ఫలితాల్లోనూ టాపర్లుగా నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే పోటీ పరీక్షల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సీఏఓ లెక్కల రమ్యారాజిరెడ్డి, అకడమిక్ డీన్ బి.ఎస్. గోపాలరావు, వివిధ విభాగాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాలలో షైన్ ప్రభంజనం




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం యం.పి.సి మరియు బై.పి.సి లలో మొదటి ర్యాంకు సాదించి కార్పోరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలను అందజేయడం జరిగిందని. షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ మరియు డైరెక్టర్లు మూగుల రమ, ఆరూరి కవిత ఐఐటి కో–ఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్లు క్తంగా తెలియజేశారు. ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో షైన్ జూనియర్ కాలేజి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్ర స్థాయిలో యం.పి.సి మొదటి సంవత్సరంలో బి. లిఖిత రెడ్డి – 468 (2638101411), ఎ. శైలజ 467 (2638101370), ఓ. అర్చన – 467 (2638104726), డి. దీక్ష నందిని 467 (2638105881), యం. అక్షిత – 467 (2638103725), జె. కావ్య – 467 (2638105613), మరియు బై.పి.సి మొదటి సంవత్సరంలో. కె. వైష్ణవి – 437 విద్యార్థులకు 466 మార్కులు (2638107407), జి. హర్షిణి – 433 (2638106109), ముగు 6 66), పి. ఆసిని రెండవ సంవత్సరంలో యం. దీక్షత – 995 (2638203658), 436 కె. నిశాంత్ – 995 (2638205545), యం. విద్యార్థులకు, 431 మార్కులు యం.పి.సి తేజస్వీ – 994 (2638202938), పి. శ్రీ సౌమ్య – 991 (2638202141), సి. హెచ్. విజయ్ కుమార్ 991 (2638206091), ఆర్. అక్షయ 990 (2638201395), బై.పి.సి రెండవ సంవత్సరంలో సి. హెచ్. కీర్తన – 992 (2638205383), యం.డి. అఖిబ్ అలీ – 989 (2638202285), యం.డి. సాదుద్దీన్ – 987 (2638202295) సాధించిన విద్యార్థులను అభినందించారు. వీరితోపాటుగా రెండవ సంవలో యం.పి.సి లో 980 మాక్కులకు పైగా 25 మంది విద్యార్థులు, బై.పి.సి.లో 970 కి పైగా 20 మంది విద్యార్థులు లాగే మొదటి సంవత్సరం యం.పి.సి లో 460కి పైగా మార్కులు 45 మందికి పైగా మరియు 15 మందికి పైగా విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధించారు.ఈ కార్యక్రమంలో షైన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, పి. శ్రీనివాస్, జి. ప్రశాంత్, అధ్యాపక బృంధం విద్యార్థినీ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# "శివాని" విశ్వరూపం

## - ఇంటర్ ఫలితాలలో శివాని విద్యాసంస్థల ప్రభంజనం




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర ) : ఇంటర్మీడియట్ జూనియర్, సీనియర్ పరీక్షా ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విశ్వరూపం ప్రదర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం రోజున ప్రకటించిన ఇంటర్ ఫలితాలలోఎంపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో నేరెళ్ళ రిషిత 995/1000, లాకుంట్ల చక్రిక 994/1000, ఆలకుంట్ల నవ్య 994/1000, బక్క సంధ్య 994/1000, కనకం రంజిత్ 994/1000, బైపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో పొనుగంటి సహశ్ర శ్రీ 995/1000 సాధించగా ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో మేకల శ్రావ్య 468/470, వీనవేణి అఖిలేష్ యాదవ్ 467/470, పాక రక్షిత 466/470, కేసరి రితిక 466/470, బైపీసీ మొదటి సంవత్సరం విభాగంలో తాళ్లపల్లి వర్షిత 437/440, బుడ్డె వైష్ణవి 436/440, మాలోతు గాయత్రీ 436/440, సీఈసీ మొదటి సంవత్సరం విభాగంలో గుండెబోయిన అజయ్ 485/500 మార్కులు సాధించారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ ఆదివారం ప్రకటించిన ఇంటర్మిడియట్ – 2026 ఫలితాలలో కూడా చరిత్రను తిరగ రాస్తూ ఎంపీసీ, బైపీసీ విభాగాలలో మంచి మార్కులు సాధించిన శివాని విద్యార్థులను కరస్పాండెంట్ టి. స్వామి, ప్రిన్సిపాల్ లు జి. సురేందర్ రెడ్డి, వి. చంద్రమోహన్, డైరెక్టర్ లు టి. రాజు, ఎన్. రమేష్, ఏ. మురళీధర్, వి. సురేష్, ఎస్. సంతోష్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# లైసెన్స్ లేని మద్యం షాపులను రద్దు చేయాలి

## -సిపిఎం పార్టీ కళ్లెం శాఖ కార్యదర్శి మబ్బు ఉప్పలయ్య

లింగాల గణపురం ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని కళ్లెం గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది సిపిఎం పార్టీ కళ్లెం శాఖ కార్యదర్శి మబ్బు ఉప్పలయ్య పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కళ్లెంలో లైసెన్స్ లేని మద్యం షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు గ్రామంలో ఉదయం 6 గంటలకు మద్యం షాపులు తెరిచి ఉంటున్నాయి 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయసు గలవారు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు రెక్క ఆడితే డొక్కాడని పరిస్థితి ఉంది రోజు వారు కూలి పనులకు వెళ్లి కూలి చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు మరియు వచ్చిన కూలి డబ్బులతో మద్యం షాపులకు ఎక్కువగా ఖర్చులు పెడుతున్నారు మద్యం త్రాగడం వలన ఇంట్లో కుటుంబంలో గొడవలు అవుతున్నాయి మద్యం తాగడం వలన ఆరోగ్యాలు పూర్తిగా చెడిపోతున్నాయి మందుకు బానిసై కుటుంబాలు నష్టపోతున్నాయి యువకులు కూడా మందుకు బానిసలై పోతున్నారు చిన్న వయసులోనే అనారోగ్యానికి గురై చనిపోవడం జరుగుతుంది గ్రామంలో ప్రజలందరూ ఆలోచించి వెంటనే బెల్టు షాపులను రద్దు చేయాలని హెచ్చరిస్తున్నాను ఈ కార్యక్రమంలో సిరిగిరి కిష్టయ్య అతియా షాద యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# నాపై వస్తున్న ఆరోపణలు నిరాధారము - ఎంపీడీవో

శాలిగౌరారం, ఏప్రిల్ 12, (విజన్ ఆంధ్ర) : తనపై వస్తున్న ఆరోపణలు నిరాధారమని చరవాణి ద్వారా ఎంపీడీఓ వివరణ ఇచ్చారు.ప్రభుత్వ ఆదేశాలు,జిల్లా కలెక్టర్ సూచనలను అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించినందుకే తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని తెలిపారు.

1. గ్రామాల్లో వసూలు చేసిన పన్నులను ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని చెప్పడం,
2. 15వ ఆర్థిక సంఘ నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాలని సూచించడం,
3. విధుల్లో సమయపాలన పాటించాలని ఆదేశించడం,
4. పారిశుధ్య నిర్వహణ, ఉపాధి హామీ పనులు సక్రమంగా నిర్వహించాలని చెప్పడం వంటి విషయాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం.

ఈ ఆదేశాలను పాటించకుండా కొంతమంది కార్యదర్శులు తనపై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారి వచ్చిన సందర్భంలో కూడా విధిగ హాజరు కావాల్సిన కార్యదర్శులు ఆలస్యంగా రావడం, దీనిపై ప్రశ్నించినందుకే వివాదం సృష్టిస్తున్నారని తెలిపారు. కొంతమంది పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ నిధులు, 15వ ఆర్థిక సంఘ నిధులను దుర్వినియోగం చేయకుండా ఉండాలని హెచ్చరించడమే వలనే తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.శాలిగౌరారం పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ సమక్షంలో అనుచితంగా మాట్లాడిన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం తన బాధ్యతలో భాగమేనని స్పష్టం చేశారు.తాను ఎల్లప్పుడూ ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనలను పాటిస్తూ విధులు నిర్వహిస్తున్నానని ఎంపీడీఓ తెలిపారు. ఎవరి నుంచి డబ్బులు తీసుకోలేదని, జీతాలు లేదా ఇంక్రిమెంట్లు నిలిపివేయలేదని కూడా పేర్కొన్నారు.విధి నిర్వహణలో తప్పులు జరగకుండా సూచనలు ఇచ్చినందుకే తనపై ఆరోపణలు వస్తున్నాయని, ప్రజలు వాస్తవాలను గ్రహించాలని ఎంపీడీఓ తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ ఎం.డెవిడ్



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్:13 ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ డెవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఆసిఫాబాద్ మున్సిపాలిటి లోని నూర్ నగర్ కు చెందిన సాజిదాబెగం తనకు ఇనిదిరమ్మ ఇల్లు మ్మంజురి గురించి దరఖాస్తు. కెరమెరి మండలం ముఖద్దం గుడా గ్రామానికి చెందిన రాథోడ్ మనిషా తను గత సర్పంచ్ ఎన్నికలలో పోటి చేసిన పత్రాలు అందించాలని ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం సాలేగుడా గ్రామానికి చెందిన ముంజం బాగుబాయి తనకు అనువంశకంగా వస్తున్న భూమిని ఇతరులు దౌర్జన్యంగా కబ్జా చేసారని విచారణ జరిపి చర్యలు తీసుకొనుట గురించి ధరఖాస్తు. కెరమెరి మండలం మహారాజ్ గూడా గ్రామానికి చెందిన రాథోడ్ విజయ్ తన గ్రామంలో గతంలో వున్న సి సి రోడ్డు భాగున్న దాని పై మళ్ళి సి సి రోడ్డు వేస్తున్నందున చర్యలు తీసుకొనుట గురించి ధరఖాస్తు. వాంకిడి మండల కేంద్రానికి చెందిన సంధ్యారాణి తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో మోషన్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం



హనుమకొండజిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో మోషన్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించి ప్రభంజనం సృష్టించారని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. బైపిసి మొదటి సంవత్సరంలో పెంట్కార్ లిఖిత 440 మార్క్ లకు గాను 438 మార్కులు లు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించినట్లు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఎంపీపీ రెండవ సం.లో బిట్ల హాసని 994 మార్కులు , తీర్థల అశ్విత 993, పల్లిక శ్రీ వర్ధత 992, దేవాన్స్ చౌహాన్ 992, ఇమ్మడి శరణ్య 991 మార్కులు,ఎంపీపీ మొదటి సం.లో కంచ అశ్వర్య 466, బొమ్మిడి రక్షిత 465,దొంత సంజన 465 మార్కులు వీరితో పాటు అనేక మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ మారపెల్లి సమ్మయ్య, కోటా అధ్యాపకులు అనూప్ కపూర్, పాఠక్, సీనియర్ అధ్యాపకులు సరోత్తంరెడ్డి, బిక్షపతి గౌడ్ , శ్రీనివాస్ ఆఫీస్ స్టాఫ్ మండల రాజు, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, శనిగరపు సుమన్, మౌనిక, కడారి అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

## - సర్పంచ్ వలిశెట్టి చంద్రకళ - దశరథ





శాలిగౌరారం, ఏప్రిల్ 13, (విజన్ ఆంధ్ర) : మండలంలోని ఆకారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకారం గ్రామ సర్పంచ్ వలిశెట్టి చంద్రకళ – దశరథ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతు ధర లభిస్తుందని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కందాల సమరం రెడ్డి,ఏపిఎం శంకరయ్య, సీసీ కొండ మట్టయ్య, ఎస్సీఆర్పి డి శాంత, సంఘ బంధం అధ్యక్షురాలు జవ్వాజి సునీత, కార్యదర్శి మక్కా పుష్ప, కోశాధికారి జవ్వాజి రేణుక, ఉప సర్పంచ్ అయిత గోని లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి కొండ ప్రవీణ్ ,మాజీ ఎంపిటిసి వలిశెట్టి సైదులు, వార్డు సభ్యులు, హమాలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అరైవ్ అ లైవ్ కార్యక్రమాల గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్




కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న "అరైవ్ అ లైవ్" కార్యక్రమాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యవస రమని తెలిపారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో మానవ తప్పిదాలే ప్రధాన కారణమవు తున్నాయని పేర్కొంటూ, వాహనదారులు ట్రాఫిక్ నియమా లను తప్పనిసరిగా పాటించాలని సూచిం చారు. "అరైవ్ అ లైవ్" కార్యక్రమాల ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడం, ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించడం లక్ష్యమని వివరించారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, అధిక వేగంతో వాహనాలు నడపకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకుండా ఉండడం వంటి భద్రతా చర్యలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. యువత ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాల భాగంగాగ్రామసభలు, అవగా హన ర్యాలీలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు, డ్రైవర్లకు శిక్షణ శిబిరాలు, ప్రజలకు అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాల ను విజయవంతం చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ , సిబ్బంది మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రూ.81 లక్షల వార్షిక వేతనంతో కేఎల్ యూనివర్సిటీ ప్లేస్‌మెంట్లలో రికార్డు



హైదరాబాద్, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) : కెఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ (కేఎల్‌ఈఎఫ్) 2025–26 విద్యా సంవత్సరానికి గాను విశిష్టమైన ప్లేస్‌మెంట్ ఫలితాలను నమోదు చేసి మరోసారి కెరీర్ ఆధారిత విద్యలో తన ప్రాధాన్యతను చాటుకుందని కేఎల్ విశ్వవిద్యాలయ చాన్సలర్ ఇ.ఆర్.కొనేరు సత్యనారాయణ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాత్విక్ తో కలసి అయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్లేస్‌మెంట్‌లో భాగంగా బీటెక్ మెకానికల్ విద్యార్థి వెలగపూడి సాత్విక్ సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ సంస్థలో రూ.81 లక్షల వార్షిక వేతనంతో అంతర్జాతీయ ఆఫర్ సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని అన్నారు. అలాగే ఎంబీఏ విద్యార్థులు హరిని, సాత్విక్‌లు ఫిన్లాండ్‌కు చెందిన సంస్థలో వరుసగా రూ.35 లక్షలు, రూ.33 లక్షల వార్షిక వేతనాలతో ఉద్యోగ అవకాశాలు పొందారని తెలిపారు. కేఎల్‌ఈఎఫ్ ఉప కులపతి డాక్టర్ జి.పార్థసారథి వర్మ వెల్లడించిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు రూ.52 లక్షలు, రూ.44 లక్షలు, రూ.40 లక్షలు, రూ.34 లక్షల వరకు ఉన్న ఉన్నత వేతన ప్యాకేజీలను దేశీయ, అంతర్జాతీయ సంస్థల్లో సాధించారని తెలిపారు. సుమారు 150 మంది విద్యార్థులు రూ.25 లక్షలకు పైగా, 630 మందికి పైగా విద్యార్థులు రూ.15 లక్షలకు పైగా వేతనాలతో ఉద్యోగాలను పొందినట్లు తెలిపారు.

## మొబైల్ డయాబెటిస్ సేవను ప్రారంభించిన మోహన్స్ ఆన్ వీల్స్



హైదరాబాద్, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) : స్థిర జీవనశైలి, వేగవంతమైన నగరీకరణ కారణంగా హైదరాబాద్ లో పెరుగుతున్న ఆరోగ్య సవాలను దృష్టిలో ఉంచుకుని డా.మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ నగరంలో తొలి సమగ్ర మొబైల్ డయాబెటిస్ సేవ 'డా.మోహన్స్ ఆన్ వీల్స్'ను బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్క్‌లో జిహెచ్ఎంసి ఉప కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు డా.వి.మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇంటి వద్దనే పరీక్షలు, ముందస్తు గుర్తింపు, నిరంతర చికిత్సను అందిస్తాయని అన్నారు. ముఖ్యంగా వృద్ధులకు, కదలికలో ఇబ్బందులు ఉన్నవారికి మరియు వైద్య సేవలు సులభంగా అందని వారికి ఇది ఎంతో ఉపయోగకరం అన్నారు. సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు వాక్‌థాన్ నిర్వహించినట్లు చెప్పారు. 300 మందికి పైగా పాల్గొని మధుమేహ నివారణ, శారీరక చురుకుదనంపై అవగాహన పెంచినట్లు చెప్పారు. డిఎండిఎస్ సి కన్సల్టెంట్లు, సిబ్బంది, వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధం కొరకు సర్పంచికి వినతి పత్రం



లింగాల గణపురం ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర : జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని కళ్లెం గ్రామంలో యువత మద్యపానానికి బానిసగా మారుతున్న నేపథ్యంలో యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉండడానికి వారు ఉదయం లేవగానే మద్యపానానికి బానిసగా మారుతున్నారు ఇలా మారడం వల్ల వారి యొక్క కుటుంబాలు నడిరోడ్డు పైన పడకుండా ఉండడానికి ఉదయం 12 గంటల తర్వాత మద్యపాన షాపులను తెరుచుటకు తమరికి విన్నవించడం జరుగుతుంది కాబట్టి ఈ సమస్య పైన తక్షణమే స్పందించి చర్యలు తీసుకోగలరు అని తాటిపాముల రాజు సర్పంచిని కోరడం జరిగింది

## మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించక పోవడం అమానుషం...

**- ఎంపీడీఓ పై చర్యలు తీసుకోవాలి- బోడ సునీల్**



శాలిగౌరారం, ఏప్రిల్ 13, (విజన్ ఆంధ్ర): మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించకపోవడం అమానుషమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ అన్నారు. సోమవారం రోజు మండల కేంద్రంలో నిర్వహించిన దళిత రాజకీయ పార్టీల అఖిలపక్షం సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ, సిపిఎం సీనియర్ నాయకుడు సిరుపంగి రాములు, బిజెపి జిల్లా కాన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ మాట్లాడుతూ....బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించకపోవడం అమానుషమని అన్నారు. గతంలో మహనీయుల జయంతులకు మండలంలోని దళిత ప్రజా ప్రతినిధులను, దళిత సంఘాల నాయకులను పిలిచే ఆనవాయితీ ఉండేది.ఎంపీడీవో జ్యోతిలక్ష్మి మహనీయులను అవమానించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మామిడి రమేష్,కారుపాటి అంబేద్కర్ మాదిగ, కుంభం నర్సింహ్మా గౌడ్, షేక్ సయ్యద్, బట్ట శ్రీను మాదిగ, మాచర్ల ప్రతాప్ మాదిగ, బాకీ వెంకటయ్య మాదిగ,మామిడి శివప్రసాద్, వేముల ఆంజనేయులు, దేవరకొండ శ్రీను, గడ్డం శ్రీను, తాటిపాముల నర్సింహా, బట్ట రఘు, బట్ట లింగప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి 135 దరఖాస్తులు



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 13(విజన్ఆంధ్ర) : కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 135 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై తమ వినతిపత్రాలను సమర్పించగా, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, మదుమోహన్, సీఈఓ జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసన్న పాదాల చెంత దినదిన అభివృద్ధి చెందిన మున్నూరు కాపు (కాపు)నిత్య అన్నదాన సత్రం

**వచ్చే ఆదివారం అంగరంగ వైభవంగా జరగబోతున్న శ్రీ లక్ష్మీ నరసింహుని కళ్యాణోత్సవం**



విజన్ ఆంధ్ర (13) హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పాదాల చెంత మున్నూరు కాపు, కాపు సత్ర భవనమును తెలుగు రాష్ట్రాల లో ఉన్నటువంటి మున్నూరు కాపు, కాపు కుటుంబాలకు అందించాలనే ఉద్దేశంతో, తొలి తెలంగాణ శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యా సాగర్ కార్య దీక్షలో భాగ స్వాములై, మున్నూరు కాపు, కాపు కుటుంబాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, సామాజిక సేవకులతో 2012 సంవత్సరంలో ఒక హంపింగ్ సొసైటీ గా ఏర్పడి రెండు ఎకరాల భూమిని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మున్నూరు కాపు, కాపు నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ను, తెలంగాణ తొలి శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ తో పాటు మరో 9మంది ఫౌండర్ ట్రస్టీలు గా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేసి పూర్తి బాధ్యతలు తీసుకున్నారు, ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర మంత్రి గా ఉన్న పల్లంరాజు, ఆనాటి తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ చిత్తూరు ఎంపీ, ఆది కేశవులు నాయుడు, ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి మున్నూరు కాపు, కాపు కుటుంబాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 2012లో యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి పాదాల కింద తీసుకున్నటు వంటి భూమిలో భూమి పూజ చేసి, 2021 సంవత్సరంలో 100 గదులు, రెండు మినీ బ్యాంక్వెట్ హాల్స్, సుమారు ఎనిమిది వందల మందికి సరిపడే కళ్యాణ మండపం నిత్య అన్నదాన సత్రంనీ 2021 సంవత్సరముల ప్రారంభించి, సేవలోకి తీసుకు వచ్చారు, మొదటి నుండి ప్రతిపక్ష, స్వపక్షాలలో అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా తొలి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గా అగ్రతాంబూలం అందుకున్న, తెలంగాణ శాసన మండలి మాజీ చైర్మన్, ఇప్పటి శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి మున్నూరు కాపు, కాపు నిత్య అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నేతి విద్యాసాగర్ నేతృత్వంలో 36 మంది ట్రస్టు సభ్యుల సహకారంతో దినదిన అభివృద్ధి కాంచి, వచ్చే ఆదివారం సుమారు 5000 మందితో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి లోక కళ్యాణం, విశ్వశాంతి మహా యజ్ఞం, అన్నప్రసాద విస్తరణను అద్భుతంగా నిర్వహించ బోతున్నామని నిర్వాహకులు తెలిపారు, ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష్మీ నరసింహుని కృపా కటక్షాలను పొందాలని కోరారు.

## 99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్ భద్రత వారోత్సవాలు



లింగాల గణపురం ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో స్థానిక సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ ఝు ముఖ్య అతిధిగా హాజరై రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు కార్యక్రమం లో ప్రతి ఒక్కరు హెల్మెట్ లేనిది ప్రయాణం చేయొద్దు అని చెప్పారు.. వాహనం దారులు బ్రాండ్ హెల్మెట్లు ధరించాలని, మద్యం సెవిచి వాహనాలు నడపకూడదని మరియు ట్రాఫిక్ అధికారులు సూచనలు పాటించాలి అన్ని సూచించిన్నారు ఈ సందర్బంగా సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతు జనగామ పట్టణ మురుగు నీరు నెల్లుట్ల చెరువులోకి రాకుండా ఫ్లూ ప్లాంట్ ద్వారా శుద్ధి చేసిన నీటిని పంపాలని మరియు చెరువులో పూడిక తీయించాలని మరియు పోచమ్మ గుడి రోడ్డు పునరుద్దించాలని మరియు నిత్యం జరిగే ప్రమాదలకు అతి ముఖ్య కారణమైన మెన్ రోడ్డు పై 3 మద్యం దుకాణాలను ప్రభుత్వం నిబంధనల ప్రకారము ఊరికి దూరంగా తరలిచాలని కోరగా, ఆసక్తిగా విన్న కలెక్టర్ తర్వాలోనే పై పనులని పూర్తి చేయిస్తాని హామీ ఇచ్చారు రోడ్డు సేఫ్టీ కమిటీ వేసినారు సర్పంచ్ మరియు గ్రామస్తులు కోరిక మేరకు పోచమ్మ గుడి రోడ్డును కాలినడకన వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలించి రెవిన్యూ అధికారులు తాగు ఆదేశాలు ఇచ్చానారు ఇట్టి కార్యక్రమంలో ఐజూ రాజమహేంద్ర నాయక్ DRDO, DPO, MPO, APO, CC నర్రా శ్రీకాంత్ రెడ్డి, ANM సంపూర్ణ,గ్రామ పంచాయతీ కార్యదర్శి రోండ్ల శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,ఏఐజ చెర్మన్ బత్తిని అశోక్ కుమార్ గౌడ్, స్టాండింగ్ కమిటీ మెంబర్లు గుర్రం బాలరాజు గౌడ, కుర్రేముల రమేష్ గౌడ్,శివారాత్రి ఎల్లయ్య,చిట్ల తిరుమల రెడ్డి, వార్డ్ మెంబర్స్ కొయ్యడ అనిల్, వేల్పుల శోభారాణి, గౌరిగే సందీప్, కత్తి శ్రీవాణి, బొజ్జం సునీత ప్రభాకర్ , నల్ల అజయ్,వంగ సతీష్, బడారి మమత అశోక్, గౌరిగే సాయిలు, కొమ్మరాజుల రేణుక కొమ్మురాయ,తాండ్ర భారత్,మాజీ MPTC మోటే వీరస్వామి,మహిళా సంఘాల అధ్యక్షులు కార్యదర్శిలు VOA\T అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్ మరియు నాయకులు కొయ్యడ రామచేంద్రం, రామలింగం జెగ్గం ఆనంద్ నర్సింగ రమేష్, మారబోయిన వేణు,యేనగందుల బాలస్వామి మారబోయిన ఉపలయ్య, కొత్తకొండ గంగాధర్, ఎడ్ల జన్ గౌరిగే మధు జిగురు ఉపేందర్ పెరబోయిన భారతి నర్సింగ రాములు కటం రాజశేఖర్ SD రిజవాన్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామస్థాయిలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన

**ప్రమాదాల నివారణే లక్ష్యం - కలెక్టర్ అంకిత్**




కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా చుంచుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి వారం ప్రత్యేక అంశాలపై కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పారిశుద్ధ్యం, హెల్త్ క్యాంపులు, డీ–అడిక్షన్, కౌన్సిలింగ్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. గ్రామసభల ద్వారా ప్రజలను ప్రత్యక్ష భాగస్వాములుగా మార్చుతూ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన కలెక్టర్, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ గ్రామసభల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచి ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్ల గుర్తింపు, రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు, ప్రమాద ప్రబల ప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. అలాగే అంబులెన్స్ సేవల అందుబాటు, సమీప ఆసుపత్రులతో కనెక్టివిటీపై కూడా సమీక్ష చేస్తున్నామని తెలిపారు. పాఠశాల విద్యార్థుల ద్వారా కుటుంబాల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలని సూచిస్తూ, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాద రహిత జిల్లాను సాధించగలమని పేర్కొన్నారు. "నో హెల్మెట్ నో ఎంట్రీ" వంటి వినూత్న చర్యలను జిల్లాలో కూడా అమలు చేయాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకపోవడం, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అన్ని శాఖలు కలిసి రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ, గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య శాంతి శ్రీ, తహసిల్దార్ నాగరాజు, పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, రవాణా మరియు పోలీస్ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ ఎం.డెవిడ్**



విజన్ ఆంధ్ర అసిఫాబాద్ ఏప్రిల్13 .ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ డెవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఆసిఫాబాద్ మున్సిపాలిటి లోని నూర్ నగర్ కు చెందిన సాజిదాబెగం తనకు ఇనిదిరమ్మ ఇల్లు మ్మంజురి గురించి దరఖాస్తు. కెరమెరి మండలం ముఖద్దం గుడా గ్రామానికి చెందిన రాథోడ్ మనిషా తను గత సర్పంచ్ ఎన్నికలలో పోటి చేసిన పత్రాలు అందించాలని ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం సాలేగుడా గ్రామానికి చెందిన ముంజం బాగుబాయి తనకు



అనువంశకంగా వస్తున్న భూమిని ఇతరులు దౌర్జన్యంగా కబ్జా చేసారని విచారణ జరిపి చర్యలు తీసుకొనుట గురించి ధరఖాస్తు. కెరమెరి మండలం మహారాజ్ గూడా గ్రామానికి చెందిన రాథోడ్ విజయ్ తన గ్రామంలో గతంలో వున్న సి సి రోడ్డు భాగున్న దాని పై మళ్ళి సి సి రోడ్డు వేస్తున్నందున చర్యలు తీసుకొనుట గురించి ధరఖాస్తు. వాంకిడి మండల కేంద్రానికి చెందిన సంధ్యారాణి తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన దుర్గం హక్కు తనకు చెందిన వ్యవసాయ భూమిలో బోరుబావి మంజూరి గురించి ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం యాప్పల నవేగాం గ్రామానికి చెందిన గండేవాడ్ మహమ్మద్ తను ప్రజాపాలన కార్యక్రమములో ఇందిరమ్మ ఇళ్ళుకొరకు ధరఖాస్తు చేసిన ఇళ్ళు మంజూరి కానందున ధరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమములో అర్జిదారులు, అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర) : పాల్వంచ మండలంలోని బోల్లారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. తనిఖీలలో భాగంగా పరీక్ష హాళ్లలో కూర్చునే విధానం, ప్రశాంత వాతావరణం, తగిన వెలుతురు, తాగునీటి సదుపాయం, విద్యుత్, ఫ్యాన్లు, శుభ్రత వంటి మౌలిక వసతులను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి సరైన దూరం పాటించేలా కూర్చోబెట్టాలని, పరీక్ష సమయంలో ఎటువంటి అంతరాయాలు లేకుండా అన్ని ఏర్పాట్లు ఉండాలని అధికారులకు సూచించారు. ప్రశ్నపత్రాల పంపిణీ, సమాధాన పత్రాల సేకరణ, భద్రపరిచే విధానం వంటి అంశాలను కూడా సమీక్షించారు. పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాతత పాటించాలని, ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు, సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని, విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "అరివ్ అలైవ్"అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం

**- ఏప్రిల్ 13 నుంచి కామారెడ్డి జిల్లాలో విస్తృత కార్యక్రమాలు**



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 13 (విజన్ఆంధ్ర) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. పోలీస్, రవాణా, ఆర్ & బి, విద్య, వైద్య శాఖల సమన్వయంతో "అరివ్ ఆలివ్" ఇతివృత్తంతో ఏప్రిల్ 13 నుండి 18 వరకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగవాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ చాంబర్ లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రణాళికలో భాగంగా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పాదచారులు, వాహనదారులకు రహదారి భద్రతపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు తమ పూర్తి శక్తి సామర్థ్యాలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## హజ్ యాత్రికుల కోసం శిక్షణ శిబిరం వైద్య శిబిరం

**- మహమ్మద్ అలీ షబ్బీర్**



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 13 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో దేవునిపల్లి లోని లక్ష్మీదేవి ఫంక్షన్ హాల్‌లో ఈ ఏడాది హజ్‌కు వెళ్లనున్న యాత్రికుల కోసం హజ్ శిక్షణ శిబిరం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం ప్రారంభమైనశిక్షణ శిబిరం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగగా, జిల్లాకు చెందిన హజ్ యాత్రికులందరూ పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు.శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మత పెద్దలు మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమాశ్రీనివాస్ పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మత పండితులు హజ్ యాత్రకు సంబంధించిన ముఖ్యమైన ధార్మిక నియమాలు, విధి విధానాలు, హజ్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రయాణ ఏర్పాట్లు, వసతి, రవాణా తదితర లాజిస్టిక్ అంశాలపై యాత్రికులకు సమగ్ర అవగాహన కల్పించారు.హజ్ యాత్రలో ఎదురయ్యే సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టంగా వివరించారు. మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, ప్రత్యేక కూర్చోవడం మార్గనిర్దేశం చేశారు.శిక్షణ శిబిరంలో పాల్గొన్న హజ్ యాత్రికులు తమ సందేహాలను నేరుగా మత పండితులు, నిర్వాహకులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణ శిబిరం వల్ల హజ్ యాత్రను సక్రమంగా, భక్తి భావంతో, సురక్షితంగా నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని యాత్రికులు తెలిపారు.

